ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 31, ఆగస్టు 2026 | 16 పేజీలు





గాంబ్లింగ్ రాకెట్‌గా ప్రచారం

నియోజకవర్గ వ్యాప్తంగా విచ్చలవిడి జూదాలు

అంతర్రాష్ట్ర ఆర్గనైజ్డ్ క్రైం అనేది నిజమేనా

అధికార కాంగ్రెస్‌లోనే అలజడి

# కాక రేపిన.. పేకాట

2వ పేజీలో...

## టాస్క్‌ఫోర్స్‌కి చిక్కిన సత్తుపల్లి ప్రముఖులు

అశ్వారావుపేట/ప్రభాతవార్త

టాస్క్‌ఫోర్స్ పోలీస్‌లు మొన్న అశ్వారావుపేటలో ఓ పేకాట స్థావరంమీద దాడిచేసి పలువురు జూదరుల్ని పట్టుకున్నారు. నిజానికి ఇదో రొటీన్ న్యూసే. అంతా అదే అనుకున్నారు. కానీ ఆ తర్వాతగానీ ఈ సంఘటనకు ఎంత ప్రాధాన్యమున్నదో అర్థం కాలేదు. పట్టుబడ్డ వారిలో కొందరు సత్తుపల్లి రాజకీయ ప్రముఖులున్నారు. రాజకీయాలన్నాక ప్రత్యర్థులు సహజం కదా. ఈ అరెస్టుల్ని ఆ ప్రత్యర్థి వర్గం పోలీస్‌స్టేషన్ ఫొటోల్ని

## సింగరేణిలో" బ్రాండ్ అంబాసిడర్"గా వెలిగిన రామకృష్ణ

2018లో ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేసిన సింగరేణి

నేడు పదవి విరమణ చేస్తున్న ఏజీఎం

సత్తుపల్లి ఆగస్టు 30 ప్రభాతవార్త

సింగరేణిలో తొలిసారిగా జేఈటి సివిల్ బాధ్యతలు స్వీకరించి అంచలంచెలుగా ఏజీఎం స్థాయి వరకు పదోన్నతి పొంది సింగరేణిలో 37 సంవత్సరాల ఐదు నెలలు సుదీర్ఘకాలం విధులు నిర్వహించి



2వ పేజీలో...



# భద్రాద్రిలో హీటెక్కిన రాజకీయం

## బీఆర్ఎస్ నేతల సంచలన ఆరోపణలు

ఎమ్మెల్యే పీఏ కల్యాణ్ వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందా?

డబుల్ బెడ్‌రూమ్.. కల్యాణలక్ష్మి.. ఇందిరమ్మ ఇళ్లపై ఆరోపణలు

భద్రాచలం, ఆగస్టు 30 (ప్రభాతవార్త):

భద్రాచలంలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేశారన్న వ్యవ హారం రాజ కీయ దుమారం రేపుతోంది. స్థానిక హరిత టూరిజం హోటల్‌లో ఆదివారం బీఆర్ ఎస్ నాయ కులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ తదితరులు విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఉద్యోగాల పేరుతో రూ.15 కోట్ల దోచుకున్నారని జరిగిందంటూ వ్యాఖ్యలు

ఇసుక మాఫియా అంశాన్ని తెరపైకి తెచ్చిన నేతలు

'మాఫియా ఎవరితో తిరుగుతోంది?' అంటూ నిలదీత

నవాబు వ్యవహారంపైనా కాంగ్రెస్‌కు ప్రశ్నలు

సీసీ కల్యాణ్ నియామకంపై కొత్త వివాదం

తాతా మధు పాత్రపై బీఆర్ఎస్ నేతల ప్రశ్నలు

'రెండున్నరేళ్లు ఎందుకు కొనసాగించారు?

'కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ నేతల సూటి ప్రశ్న

'కండువా వేసుకుని మాట్లాడే ధైర్యం ఉందా?

"మా ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోనే ఉన్నారు'

ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్

విమర్శలపై కాంగ్రెస్ స్పందన ఏమిటి?

భద్రాచలంలో మళ్లీ రాజకీయ దుమారం

16వ పేజీలో...













## సింగరేణిలో" బ్రాండ్ అంబాసిడర్"గా వెలిగిన రామకృష్ణ

**మొదటి పేజీ తరువాయి..**



నేడు కొత్తగూడెం, సత్తుపల్లి, సింగరేణి ఏరియా ఏజీఎం సివిల్‌గా పదవీ విరమణ చేస్తున్న సిహెచ్ రామకృష్ణ కింది స్థాయి ఉద్యోగుల నుండి, ఉన్నత స్థాయి అధికారులు, కార్మికులు, కార్మిక నాయకులు అన్ని వర్గాల నుంచి మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకొని సింగరేణి సంస్థలో బ్రాండ్ అంబాసిడర్ గా వెలుగొందారు. సుదీర్ఘకాలం సంస్థలో పనిచేసిన సమయంలో కిందిస్థాయి ఉద్యోగులతో పాటు ఉన్నతస్థాయి అధికారులతో సమన్వయంగా వ్యవహరిస్తూ ఎదుటివారిని నొప్పించక ఒప్పించి సంస్థ కేటాయించిన పనులు సకాలంలో పూర్తి చేయడంలో ఏజిఎం రామకృష్ణ సంస్థలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఉద్యోగ ప్రస్థానం.... తొలిత 1989లో కొత్తగూడెంలో జేఈటిగా సివిల్ ఉద్యోగంలో చేరిన సిహెచ్ రామకృష్ణ 1990 బెల్లంపల్లిలో ఏ ఈ సివిల్ గా పదోన్నతి పొందారు. 1997 ఏప్రిల్ లో ఈ ఈ సివిల్ గా పదోన్నతి పొందారు, జనవరి 2004న డిప్యూటీ ఎస్ ఈ సివిల్ గా పదోన్నతి పొందారు. జనవరి 2008 ఎస్ఈ సివిల్ గా పదోన్నతి లభించగా, ఏప్రిల్ 2011 డిప్యూటీ జనరల్ మేనేజర్ సివిల్ గా పదోన్నతి లభించగా, జులై 2021 ఏజీఎం సివిల్ గా పదోన్నతి పొంది సత్తుపల్లి, కొత్తగూడెం సింగరేణి ఏరియాల్లో ఏజీఎం సివిల్ గా రామకృష్ణ పనిచేస్తూ నేడు సోమవారం కొత్తగూడెం సింగరేణి ఏరియాలో జరిగే కార్యక్రమంలో పదవి విరమణ చేయనున్నారు. ఉత్తమ ఉద్యోగిగా రామకృష్ణ....రామగుండం 3 ఓసి లో 2016 నుంచి 2021 వరకుడిప్యూటీ జనరల్ మేనేజర్ సివిల్ సిహెచ్ రామకృష్ణ విధులు నిర్వహించే సమయంలో ప్రధాన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పునరావాస పనులు, సకాలంలో పూర్తి చేసినందుకుగాను 2018 సంవత్సరానికి గాను డిప్యూటీ జీఎం హోదాలో సిహెచ్ రామకృష్ణను సింగరేణి సంస్థ ఉత్తమ ఉద్యోగిగా సంస్థ ఎంపిక చేసి అవార్డు ఇవ్వటం జరిగింది. అదేవిధంగా 2022 నుంచి 2023 వరకు కొత్తగూడెం రీజియన్ లో క్వాలిటీ కంట్రోల్ ఇన్చార్జిగా పనిచేశారు. అలాగే ఇన్చార్జి సివిల్ జిఎం గా పనిచేశారు. 2023 నుంచి 2026 వరకు ఏజీఎం సివిల్ కొత్తగూడెం ఏరియా తో పాటు సత్తుపల్లి ఏరియాలో పనిచేసే సమయంలో ఉద్యోగులకు 434 క్వార్టర్లు, కొత్త జీఎం కార్యాలయం, ఆర్ అండ్ ఆర్ సంబంధించిన సౌకర్యాలు, ఓసి అభివృద్ధి పనులు, వాటర్ సప్లై, రోడ్డు సౌకర్యాలు ఆఫీసు కార్యాలయాలు, పర్యావరణ సంబంధించిన పనులు తదితర ఎన్నో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ఉన్నతాధికారుల నుండి ఏజీఎం రామకృష్ణ ప్రశంసలు పొందారు. పదవీకాలంలో లక్ష్యాలను సాధించేందుకు ఎదురైన అన్ని అడ్డంకులను నిజాయితీ, ధైర్యం , నిబద్ధతతో అధిగమించి సహ ఉద్యోగులతో ఎల్లప్పుడూ చిరునవ్వుతో, అందరితో మంచి సంబంధాలను కొనసాగిస్తూ యూనియన్ ప్రతినిధులు కార్మికులతో, మంచి అధికారిగా పేరు తెచ్చుకున్న ఏజీఎం రామకృష్ణ పదవి విరమణ అనంతరం కుటుంబంతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని సింగరేణి ఉద్యోగులు కార్మికులు యూనియన్ నాయకులు కోరుకుంటున్నారు.

## బయ్యారం మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### -అధ్యక్షులుగా సూరం సుధాకర్ రెడ్డి ఏకగ్రీవం

**బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు30:**



బయ్యారం మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బయ్యారం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.బయ్యారం మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులుగా సూరం సుధాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా బాధవత్ వెంకన్న,కోశాధికారి బుర్ర సతీష్,సహాయ కార్యదర్శి కొండ్రెడ్డి ప్రమోద్ రెడ్డి, ఉపాధ్యక్షులు వేముల కళింగ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సూరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..బయ్యారం మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.వ్యాపారుల సమస్యలను సమన్వయం చేసుకుంటూ ఫర్టిలైజర్ అసోసియేషన్ ను మరింత బలోపేతం చేయడం నూతన కమిటీ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో బొమ్మాశెట్టి శేషగిరి,క్రాంతి,మీరా, రంజాన్,ఇస్మాయిల్,శ్రీరామ్,బాషా, శివ,ఈశ్వర్,నర్సింగ్ నాగయ్య,నవీన్, విష్ణు,నాగరాజు,బిజ్జ కనకయ్య,శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాక రేపిన పేకాట

**మొదటి పేజీ తరువాయి..**

జోడించిమరీ విస్తృతంగా ప్రోల్ చేయడం మొదలెట్టింది. మర్నాడు కొన్ని ప్రముఖ దినపత్రికల్లోనూ ఈ వార్త అచ్చవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ పర్యవసానాల్ని తప్పని అనలేము. ఎవరి పరిధిలో వారు తమ చేతుల్లో ఉన్నదాన్ని వాడేసుకోవడం ఎవరికైనా సహజమే. కాకపోతే చూడ్డానికి ఇదేదో సాధారణ సంఘటనగా అనిపిస్తున్నా..దీనివెనకాతల చాలా గ్రంథమున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఈనేపథ్యంలో అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాలతో పాటుగా అటు ఆంధ్రాలోనూ ఆర్గనైజ్‌గా జూదాలు విచ్చలవిడిగా సాగుతున్నాయనే ఆధారాల్లేని సమాచారం చక్కర్లు కొడుతున్నది. అశ్వారావుపేట మండలంలో సయితం చాలా కాలంగా పెద్దఎత్తున పేకాట స్థావరాలు కట్టుతప్పాయనే ఆరోపణలూ ఇదే పరంపరలోనివి. రాజకీయ పలుకుబడితో వెలరేగిపోతున్నారట. కొందరు పాత్రికేయులు వార్తని కవర్ చేసేందుకు ప్రయత్నిస్తే తీవ్రస్థాయిలో బెదిరించినట్లు సోషల్‌మీడియాలో పోస్ట్‌లు కనిపించాయి. సరిగ్గా ఇక్కడే ఇంకో ట్విస్ట్‌ని చూడవచ్చు. జూదాలు చాలా కాలంగా ఆర్గనైజ్‌గా రూ.కోట్ల డబ్బుతో సాగుతున్నా..టాస్క్‌ఫోర్స్ వాళ్ళు మాత్రమే రైడ్ చేయడం ఓ విశేషం. అంటే లోకల్ పోలీస్‌కి చిక్కకుండా ఇన్నిరోజులుగా ఇంత పెద్ద స్థాయిలో గాంబ్లింగ్ నడుస్తున్నదంటే..ఖచ్చితంగా వారు అన్నిరకాలుగా బలవంతులనే అనుకోవాలి. స్థానిక పోలీస్‌కి చిక్కట్లేదనే పై నుంచి ఫోర్స్ వచ్చి పక్కాగా పట్టుకున్నది. ఎలాగూ స్థానికంగా జంకూగొంకూ లేదనే ధీమాతోనే ఆ పేకాట శిబిరం ఇంచక్కా తాపీగా ఆడుకుంటుండగా వచ్చి పడ్డారు పోలీస్‌లు. ఐతే దరిమిలా జరిగిన పర్యవసానాలు ఆసక్తికరంగా ఉన్నాయి. పేకాటలో పట్టుకుంటే సహజంగా దీన్ని పెట్టీకేస్‌లానే ఈజీగా తీసుకుంటారు. కానీ అలా కాకుండా పోలీస్ చాలా కఠినంగా వ్యవహరించినట్లు తెలిసింది. పైస్థాయిలోనే దీనికి రంగం సిద్ధమైందని అంటున్నారు. అసలామాటకొస్తే పట్టించడంలోనూ శక్తివంతమైన కీలక అధికార కేంద్రాలు పావులు కదిపాయని అనుకుంటున్నారు. చాలా కాలంగా వీరి వ్యాపకాలను నిశితంగా గమనించి మరీ..ఖచ్చితమైన అడ్డాతో పాటు పోలీస్‌కి అప్పగించడానికి తెరవెనుక పెద్ద కథ నడిచిందనే వార్తలు బాగా వినిపిస్తున్నాయి. రాజకీయంగా అన్‌పాపులర్ చేయాలనే కాంక్ష బలంగా ఉన్నట్లు కనిపిస్తున్నది. ఈ విషయాన్ని రాష్ట్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఫలానా వారు పట్టుబడ్డారు చూడండి అంటూ లేబిలింగూ చేయడం గమనార్హం.

**ఆర్గనైజ్ దందానా ?**

వాస్తవాలేంటో బయటకు ఖచ్చితంగా రాలేదు గానీ..ఈ జూదాలు ఆర్గనైజ్‌గా సాగుతున్నట్లు ఆరోపణలున్నాయి. పెద్దమొత్తంలో డబ్బు చేతులు మారుతున్నదట. పట్టణానికి చెందిన కొందరు యువకులు అన్నిరకాలుగా శిబిర నిర్వాహణకు అండదండలందిస్తున్నట్లు చెబుతున్నారు. "పేకాటాడుకుంటే పత్రికలకొచ్చిన నష్టమేంటంటూ" పెదవి విరుపులూ బయట పడుతున్నాయి. మరి మీరు పేకాడుతుంటే పోలీస్‌లు ఎందుకు పట్టుకుంటున్నారో దీనిమీదా వాళ్ళని అడగాలి కదా. ఏది ఏమైనా తాజా సంఘటన ఎలాగైతేనేం రాష్ట్రస్థాయిలో మార్మోగింది. ఎంఎల్ఏ ఆదినారాయణ సయితం ఆరా తీశారట. పోలీస్ ఇకనుంచీ గట్టి నిఘా పెట్టి నియంత్రించాల్సిన అవసరం ఉన్నది.

## పీఆర్టీయూటీఎస్ కార్యవర్గంలో మరిపెడ మండల ఉపాధ్యాయులకు చోటు

**మరిపెడ,ఆగస్టు30.(ప్రభాతవార్త:**

పీఆర్టీయూటీఎస్ మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గంలో మరిపెడ మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులకు చోటు దక్కింది. జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా పి.సరోజ,జిల్లా ఉపాధ్యక్షులుగా గుర్రం వెంకన్నగౌడ్,జిల్లా కార్యదర్శిగా వెల్పుల వెంకటయ్య ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పీఆర్టీయూటీఎస్ మరిపెడ మండల అధ్యక్షుడు కీసర రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. జిల్లా కార్యవర్గంలో తమ మండల ఉపాధ్యాయులకు అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. తమ ఎంపికకు సహకరించిన మరిపెడ మండల, జిల్లా శాఖ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎంపికైన వారిని పీఆర్టీయూ బాధ్యులు రాంమోహన్,లింగయ్య, యాకయ్య,దత్తప్రసాద్, కృష్ణారెడ్డి, రవి, వెంకన్న,శ్రీను, విజయ్, విశ్వనాథం,రజిత,కవిత, రమ తదితరులు అభినందించారు.

## అభివృద్ధి పనులకు పెద్దపీట

### -9వ వార్డులో డ్రైనేజీ పనులు ప్రారంభం

**మరిపెడ,ఆగస్టు30,(ప్రభాతవార్త:**



మరిపెడ పట్టణంలోని 9వ వార్డు పరిధిలో సైడ్ డ్రైనేజీ పనులను ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ప్రారంభించారు. వార్డులో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపేలా పనులను చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుగులోత్ నీలా లచ్చిరాం, కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు పానుగోతు రాంలాల్, 9వ వార్డు అధ్యక్షుడు గంధసిరి సోమన్న,అలువాల ఉపేందర్ ప్రజాపతి,షేక్ అఫ్జల్,గంధసిరి భిక్షపతి, చెన్నూరు మహేష్,కారంపూడి ఉపేందర్,యాకుబ్ జానీ,దూగుంట్ల వెంకన్న,పాషా, కుమార్,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తుల గడువు పొడిగించాలి

### -తుమ్మల శ్రీనివాస్ రావు

**బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు30:**



చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే వారికి గడువును మరికొంతకాలం పొడిగించాలని బీజేపీ పార్టీ జిల్లా సెల్ కన్వీనర్ తుమ్మల శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని కోరారు.నేటితో దరఖాస్తులు స్వీకరణ పూర్తి అవుతున్న నేపథ్యంలో దరఖాస్తు గడువు మరికొంత కాలం పొడిగించాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా పలువురు అర్హులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోలేకపోయారని శ్రీనివాస్ రావు అన్నారు.సాంకేతిక సమస్యలు,అవగాహన లేమి, అవసరమైన ధ్రువపత్రాల సమీకరణలో జాప్యం వంటి కారణాలతో కొందరు అర్హులు దరఖాస్తు చేయలేకపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు.అర్హులు అవకాశం కోల్పోకుండా ప్రభుత్వం దరఖాస్తుల గడువును పొడిగించాలని తుమ్మల విజ్ఞప్తి చేశారు.పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం మరికొన్ని రోజులు కల్పిస్తే వితంతువులు,దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులకు ప్రయోజనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం స్పందించి గడువును పొడిగించాలని తుమ్మల శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని కోరారు.

# రైతులకు అందుబాటులో మిర్చి నారు

## నూతన సాగు పద్ధతుల కనుగుణంగా నర్సరీ ఏర్పాటు

కారేపల్లి ఆగస్టు 30 ప్రభాతవార్త

నూతన సాగు పద్ధతులకు అనుగుణంగా రైతులకు అందుబాటులో ఉండే విధంగా నాణ్యమైన మిర్చి నారు అందించడమే లక్ష్యంగా ఏర్పాటుచేసిన నర్సరీ నేడు రైతులకు ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. వాతావరణ ప్రతికూల పరిస్థితులలో మిర్చి నారు పెంపకం ఇబ్బందికరంగా మారడంతో నూతన టెక్నాలజీ తో ఏర్పాటుచేసే నర్సరీల పట్ల రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ఆధునిక పద్ధతుల్లో మేలైన విత్తనాలతో నాణ్యమైన మిర్చి నారును సిద్ధం చేస్తూ రైతులకు అండగానిలుస్తోంది కారెపల్లిలోని శ్రీ నాగ హనుమాన్ నర్సరీ. కారేపల్లి నుంచి గేట్ కారేపల్లి వెళ్లే ప్రధాన రహదారి పక్కన నాలుగెకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ నర్సరీ గత



ఐదేళ్లుగా మిర్చి రైతులకు నాణ్యమైన నారును రైతుల మన్ననను చూడ కోరుతుంది. ఐదేళ్ల క్రితం ఈ ప్రాంతంలో మిర్చి నర్సరీలు అందుబాటులో లేకపోవడంతో రైతులు నారు కోసం ఇతర రాష్ట్రాలు, దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో రవాణా ఖర్చులతో పాటు సమయం వృథా అయ్యేది. దూర ప్రాంతాల నుంచి నారు తీసుకొచ్చే సమయంలో కొంతమేర మిర్చి నారు కు నష్టం జరుగుతుండడంతో పొలాల్లో నాటిన అనంతరం ఆశించిన స్థాయిలో మొక్కలు ఎదగకపోవడం, దిగుబడులు తగ్గడం వంటి సమస్యలను రైతులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యలను స్వయంగా గమనించినఆదర్శ రైతు చెరుకుమళ్ల రామారావు, తన బంధువు దిరిశాల శ్యాంసుందర్రావు లు సంయుక్తంగా రైతులకు స్థానికంగానే నాణ్యమైన మిర్చి నారు అందించాలనే ఉద్దేశంతో శ్రీ నాగ హనుమాన్ నర్సరీని ఏర్పాటు చేశారు. రైతులే ఎంచుకున్న విత్తనాలతో నారు ఈ నర్సరీ ప్రత్యేకత ఏమిటంటే రైతులు తమకు నచ్చిన మిర్చి విత్తనాలను స్వయంగా అందజేసి, వాటితో నారును పెంచించుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పటికే సుమారు వంద మంది రైతులు తమకు నచ్చిన విత్తనాలను నర్సరీ నిర్వాహకులకు అందజేసి, నారును పెంచించుకుంటున్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన మొక్కలు అందుబాటులోకి రావడంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

## మాదారంలో ఉచిత కంటి వైద్య శిబిరం

కారేపల్లి ఆగస్టు 30 ప్రభాతవార్త



సింగరేణి)మండల పరిధిలోని మాదారం గ్రామంలో మిషన్ వాక్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. అంధత్వ రహిత సమాజమే లక్ష్యంగా ప్రముఖ వ్యాయామ వైద్యుడు బాధావత్ రవి నేతృత్వంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు కొనసాగింది. శిబిరంలో కంటి వైద్య నిపుణులు బాదావత్ రఘునందన్ అత్యాధునిక కంప్యూటర్ యంత్రాల ద్వారా రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పొరలు, కంటిపై దురమాంసం వంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## అర్చరీ ఎంపికలు పూర్తి రాష్ట్ర స్థాయి పోటీలకు 24 మంది క్రీడాకారులు ఎంపిక

వైరా టౌన్ ఆగస్టు 30 (ప్రభాతవార్త)

ఉమ్మడి ఖమ్మం జిల్లా అర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అర్చరీ సెలెక్షన్స్ విజయవంతంగా ముగిశాయి. ఈ ఎంపికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 65 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల్లో నుంచి 24మందిని రాష్ట్ర స్థాయి అర్చరీ పోటీలకు ఎంపిక చేసినట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా అర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. సారంగపాణి, కార్యదర్శి పుట్ట శంకరయ్య తెలిపారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్చరీ క్రీడపై ఆసక్తి పెరుగుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ, అవసరమైన ప్రోత్సాహం అందించడం ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేస్తామని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు అసోసియేషన్ ప్రతినిధులు అభినందనలు తెలియజేసి, రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మంచి పేరు

## గిరిజన సంప్రదాయాలను ప్రభుత్వాలు కొనసాగించాలి



. కారేపల్లి: ఆగస్టు 30 ప్రభాతవార్త

గిరిజన సంప్రదాయాలను గ్రామాల్లో ప్రభుత్వాలు కొనసాగించాలని గిరిజన నాయకుడు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న తెలిపారు ఆదివారం మండల పరిధిలోని భీక్య తండ గ్రామంలో ఘనంగా



తీజ్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు గ్రామంలో అంగరంగ వైభవంగా తీజ్ కార్యక్రమంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన గిరిజన సంప్రదాయాలను గ్రామాలలో ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఎక్కువ శాతం గిరిజన ఓట్లతో గెలుస్తున్న పాలకులు గిరిజన పట్ల వివక్ష చూపిస్తున్నారని పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు గ్రామంలో గిరిజన యువతులు ఈ సాంప్ర దాయాన్ని కొనసాగించడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా టౌన్ ఆగస్టు 30 (ప్రభాతవార్త)

వైరా చెందిన శ్రీ వినాయక జ్యూయలరీ మార్ట్ యజమాని బాల్నె రాము భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు ఉదయ్ సాయి మణికంఠ త్రివేణి ల వివాహ మహోత్సవానికి శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, దార్న రాజశేఖర్, ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, మంగీలాల్ నాయక్, బుడిగి వెంకన్న, దురిశెట్టి నరసింహారావు, జాకోబ్, గాజుల మహేష్ తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## బాసిత్ నగర్ లో అధ్వానం గా మారిన రోడ్డు మరమ్మతులను వెంటనే చేపట్టాలి



కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:

బాసిత్ నగర్ గ్రామం లో ప్రధాన రహదారి బురద మయంగా అధ్వానంగా మారటంతో ప్రజలు, రైతులు నడవడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఆ రహదారి లో మరమ్మతులు చేపట్టాలని సిపిఎం మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం ఆ రోడ్డును గ్రామ ప్రజల కోరిక మేరకు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ప్రధాన రహదారి మొత్తం బురద మయంగా మారటంతో పాటు అడుగు అడుగున గుంటలు ఏర్పడటంతో ఈ గ్రామ ప్రజలు, విద్యార్థులు రైతులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ రోడ్డు కు మరమ్మతులు చేయించాలని కోరారు. ఈ సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గ్రామ ప్రజలను సమీకరించి ఆందోళనలు ఉధృతం చేస్తామని దానికి వారే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

## వైరా లో అరుదైన టైటా జాతికి చెందిన గుడ్లగూబ ప్రత్యక్షం



### గుడ్లగూబ ను చూడటానికి తరలివస్తున్న గ్రామస్తులు

వైరా టౌన్ ఆగస్టు 30 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామంలో ఆవుల ప్రవీణ్ ఇంట్లో గుడ్లగూబ ప్రత్యక్షం అయ్యింది. ఈ అరుదైన పక్షిని చూడటానికి గ్రామస్థులు ఎగబడ్డారు. వివరాల్లోకి వెళితే ఈ మధ్యకాలంలో ఎక్కువగా ఎంతో అరుదైన జంతువులు అరణ్యం నుంచి జనావాసంలో కనిపిస్తూ కనువిందు చేస్తున్నాయి. మరికొన్ని క్రూర మృగాలు సైతం జనారణ్యంలోకి వచ్చి ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఓ అరుదైన జాతికి చెందిన గుడ్లగూబ ప్రత్యక్షమయింది. ఈ అరుదైన జాతికి చెందిన గుడ్లగూబను చూడడానికి స్థానికంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గుడ్లగూబ రెక్కకు గాయమవడంతో ఎటు కదలలేని పరిస్థితుల్లో కనిపించింది. ఇది ఒక అరుదైన టైటా గుడ్లగూబ జాతికి చెందిన పక్షి అని అటవీశాఖ అధికారులు తెలియజేశారు.

# ప్రజాసేవలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావమే ఉద్యోగికి నిజమైన సంపద

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.**

**నిబద్ధతతో ప్రజలకు అందించిన సేవలే శాశ్వత గుర్తింపుగా నిలుస్తాయి.**

**31 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో కారుమంచి శ్రీనివాసరావు అంకితభావ సేవలను ప్రశంసించిన జిల్లా కలెక్టర్.**



**ఖమ్మం కలెక్టరేట్ ఆగస్టు30: (ప్రభాత వార్త )** ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో 31 సంవత్సరాల పాటు సేవలందించి, తహసీల్దార్ క్యాడర్ లో ప్రస్తుతం కలెక్టరేట్ పరిపాలన అధికారిగా ఉద్యోగ విరమణ చేస్తున్న కారుమంచి శ్రీనివాసరావు పదవీ విరమణ సందర్భంగా ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా అభినందన, సన్మాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సన్మానించి, ఆయన సుదీర్ఘ ఉద్యోగ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగం కేవలం జీవనోపాధి కోసం చేసే ఉద్యోగం మాత్రమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి లభించే ఒక గొప్ప అవకాశమని అన్నారు. కారుమంచి శ్రీనివాసరావు 31 సంవత్సరాల ఉద్యోగ ప్రస్థానంలో వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించారని కలెక్టర్ కొనియాడారు. ముఖ్యంగా కార్యాలయ నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన వైఖరితో పాటు సహచర ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించడం ఆయన ప్రత్యేకత అని అన్నారు. ఒక అధికారి లేదా ఉద్యోగి బాధ్యతలు నిర్వహించేటప్పుడు అందరినీ కలుపుకొని వెళ్లే మనస్తత్వం ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఎదుటివారి సమస్యను అర్థం చేసుకుని, వారి అవసరాన్ని ముందు గానే గుర్తించి సమన్వయం తో పరిష్కారం చూపే సామర్థ్యం శ్రీనివాస రావులో ఉందని అన్నారు. అవసరమైన సందర్భాల్లో కఠినంగా వ్యవహరిస్తూనే, మరోవైపు సహచరులు, సిబ్బందితో సున్నితంగా, స్నేహ పూర్వకం గా వ్యవ హరించడం ఆయనలోని ప్రత్యేక లక్షణమని కలెక్టర్ కొనియాడారు. పనితీరులో అవ సరమైన చోట కఠినంగా, వ్యక్తిత్వంలో మాత్రం ఎంతో సున్నితంగా, అందరికీ సహాయం చేయాలనే తపన ఉండటం శ్రీనివాసరావు ప్రత్యేకత అని, గత కొద్ది నెలలుగా ఆయనతో కలిసి పనిచేసిన సమయంలో ఈ లక్షణాలను నేను గమనించాను అని కలెక్టర్ తెలిపారు. శ్రీనివాసరావు పట్ల సహచర అధికారులు, ఉద్యోగుల్లో ఉన్న గౌరవం ఆయన ఉద్యోగ జీవితంలో సంపాదించుకున్న మంచి పేరు, విశ్వసనీయతకు నిదర్శనమని కలెక్టర్ అన్నారు. ఆయన పదవీ విరమణ సందర్భంగా ఇతర జిల్లాల నుంచి కూడా అధికారులు, ఉద్యోగులు వచ్చి అభినందనలు తెలియజేయడం ఆయన పట్ల ఉన్న ఆత్మీయతకు, గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఒక ఉద్యోగి తన ఉద్యోగ జీవితంలో సంపాదించుకోవాల్సిన అసలైన ఆస్తి మంచి పేరు, నమ్మకం, గౌరవమేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవలో శ్రీనివాసరావు చూపిన నిబద్ధత, అంకితభావం, సమన్వయంతో పనిచేసే విధానం యువ ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ఉద్యోగ జీవితంలో కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ముఖ్యమని కలెక్టర్ గుర్తు చేశారు. విధి నిర్వహణలో సమయం, శ్రమ, బాధ్యతలను వెచ్చించే ఉద్యోగులకు కుటుంబ సభ్యులు అర్థం చేసుకుని అందించే సహకారం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. శ్రీనివాసరావు సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో ఆయనకు కుటుంబ సభ్యులు అందించిన సహకారం అభినందనీయమని అన్నారు. పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి మాత్రమే ముగింపు అని, జీవితానికి కాదని కలెక్టర్ అన్నారు. ఇంతకాలం ఉద్యోగ బాధ్యతలకు సమయం కేటాయించిన ఆయన ఇకపై తన కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆరోగ్యవంతమైన, ప్రశాంతమైన, ఆనందకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. జీవితంలోని రెండో ఇన్నింగ్స్ ను కూడా అదే ఉత్సాహంతో ప్రారంభించి, తన సుదీర్ఘ ఉద్యోగ అనుభవాన్ని సమాజానికి, యువతకు పంచాలని సూచించారు. అంతకుముందు పలువురు అధికారులు, ఉద్యోగులు మాట్లాడుతూ కారుమంచి శ్రీనివాసరావుతో తమకు ఉన్న అనుబంధాన్ని, ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. కార్యాలయ నిర్వహణలో ఆయన చూపిన చొరవ, సమస్యలను పరిష్కరించడంలో సమన్వయంతో వ్యవహరించే తీరు, సహచర ఉద్యోగులకు అందించిన సహకారం, ప్రజల పట్ల ఆయనకున్న బాధ్యతాయుత వైఖరిని కొనియాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్లు కలిసి కారుమంచి శ్రీనివాసరావు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన భవిష్యత్ జీవితం ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కారుమంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తన ఉద్యోగ జీవితంలో సహకరించిన ఉన్నతాధి కారులు, సహచర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సేవలో పనిచేసే అవకాశం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, తన ఉద్యోగ ప్రస్థానంలో ఎదురైన అను భవాలు, సహచరుల సహకారం ఎప్పటికీ గుర్తుండి పోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రామమూర్తి, డీఎస్డీఓ సునీల్‌రెడ్డి, డీఆర్‌డీఓ శ్రీరాం, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. పురందర్, ఉప కార్మిక శాఖ కమిషనర్ కె. విజయభాస్కర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్‌పీజీ పరీక్ష

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**




**ఖమ్మం, ఆగస్టు 30, ప్రభాత వార్త:** ఖమ్మం జిల్లాలో నీట్‌పీజీ 2026 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాల్లో నీట్ పరీక్షా నిర్వహణకు రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్ష ప్రక్రియ పూర్తి పారదర్శకతతో జరిగినట్లు తెలిపారు. జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాలకు 668 విద్యార్థులను కేటాయించగా, 642 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 26 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, అధికారులు ఉన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**: ఇన్స్పెక్టర్ మోహన్ బాబు**




**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.** ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఒక గుర్తు తెలియని పురుషుడు మృత దేహం లభ్యమైందని ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మెహన్ బాబు తెలిపారు. సమా చారం అందుకున్న పోలీసులు నగరం లోని బర్మా షెల్ రోడ్ లో గల సంఘటనా స్థలానికి చేరుకుని సుమారు 60 సంవత్సరాల వయస్సు గల మృతుడు నీలం రంగు షర్టు, లుంగీ ధరించిన మృత దేహాన్ని స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వ హించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ నందు భద్రపరిచినట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన, గుర్తించగలిగిన వారు ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌ను లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఇన్స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన పోన్ నెంబర్లు .ఖమ్మం 3 టౌన్ పిఎస్ నెంబర్ ; 8712659116 ఇన్స్ పెక్టర్ ఖమ్మం 3 టౌన్ నెంబర్ :8712659115

## ప్రజా విశ్వాసాన్ని కూడగట్టడం ప్రజా ప్రభుత్వానికే సాధ్యం..

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి..**



**నూతనకల్, ఆగస్టు 30 ప్రభాతవార్త..** ప్రజా విశ్వాసాన్ని కూడగట్టడం ప్రజా ప్రభుత్వానికి సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీలింగ్ భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండల ప్రజానీకానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనకల్, మద్దిరాల మండలాల రైతుల చిరకాల వాంఛ నెరవేరిందని, 70 ఏళ్ల రైతుల నిరీక్షణ ప్రజా ప్రభుత్వంలో, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ చొరవతో నేడు రైతుల కళ్ళలో ఆనందం, ప్రజాపాలనలో నమ్మకాలు నిలబడుతున్నాయని, ప్రజల ముఖాల్లో నవ్వులు విరభూస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పారదర్శక పాలనతో ముందుకు సాగుతున్న అడుగులు మరింత బలమైన విశ్వాసాన్ని నింపాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య, ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి వెంకన్న, పాల్వాయి నాగరాజు, చురకంటి చంద్రారెడ్డి, ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి, జటంగి గణేష్ యాదవ్, మద్దెల సురేందర్ గౌడ్, ఇరుగు కిరణ్, బొల్లెపల్లి సాయికుమార్, పొట్ట పెంజర శ్రీకాంత్, ఉపేందర్, మొగుళ్ళ వెంకన్న, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసనలను విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపు**

**ఖమ్మం అర్బన్,ఆగస్టు 30(ప్రభాత వార్త )**



బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల తరఫున ప్రశ్నిస్తూ ఉద్యమిస్తుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పువ్వాడ వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, పరిపాలనలో పూర్తిగా విఫలమైందని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజలను చైతన్యపరిచేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని అన్నారు.ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు




## పిఆర్సి ని వెంటనే విడుదల చేయాలి

**నడిగూడెం, ఆగస్టు 30, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రానికి చెందిన ఫ్యామిలీ పెన్షనర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల సీనియర్ సభ్యులు, షేక్ వాహెదా బేగం జన్మదినం సందర్భంగా శాలువాతో సన్మానించి, స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షులు ఎండి. ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు వెంటనే పి ఆర్ సి ని ప్రకటించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న 6 డి ఏ లు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి గుండు అనంత రాములు, మండల కార్యదర్శి ఎల్ బాలాజీ నాయక్, మండల శాఖ ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, మండల శాఖ ఆర్గనైజింగ్ సెక్రటరీ దున్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## తాజుద్దీన్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్లమెంటరీ నేత రవిచంద్ర.

**.మహమ్మద్ తాజుద్దీన్ గారి కుటుంబ సభ్యులకు ధైర్యం.. వారి పిల్లలకు అండగా ఉంటామని ఎంపీ రవిచంద్ర భరోసా.**

**.ఖమ్మం టౌన్, ఆగస్టు 30,ప్రభాత వార్త:**

ఇటీవల మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నేత, రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు రవిచంద్ర గారు ఆదివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తాజుద్దీన్ కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా తాజుద్దీన్ పార్టీ పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసిన చురుకైన నాయకుడు అని, ఖమ్మం నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేవారని రవిచంద్ర గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పార్టీకి, మైనార్టీ సామాజిక వర్గానికి తీరని లోటని పేర్కొన్నారు.తాజుద్దీన్ కుటుంబ పరిస్థితిని మాజీ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారితో కలిసి పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి, పార్టీ పరంగా అవసరమైన సహాయ



సహకారాలు అందేలా తన వంతు కృషి చేస్తానని రవిచంద్ర భరోసా ఇచ్చారు. వారి కుటుంబానికి, ముఖ్యంగా పిల్లలకు ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలని సూచిస్తూ, వారు ఏమాత్రం మనోధైర్యం కోల్పోవద్దని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ కార్పొరేటర్ మక్బుల్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి , సద్దాం, ఫిరోజ్, మహమ్మద్ రఫీ, షారుక్ అర్ఫత్, మునఫ్, బురహాన్, ఆసిఫ్, హిజార్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత

**సంకల్ప వార్షికోత్సవంలో సీటీసీ అడిషనల్ డీసీపీ ఈ.విజయ్‌బాబు, జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బి.కిరణ్ కుమార్**

**ఖమ్మం వైద్య విభాగం,ఆగస్టు 30 (ప్రభాత వార్త)**

తలసేమియా వ్యాధి నిర్మూలనకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా పనిచేయాలని, బాధిత చిన్నారులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక అని సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్ బాబు పేర్కొన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ 16వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఈ.విజయ్‌బాబు మాట్లాడుతూ.. కేవలం వార్షికోత్సవాలు జరుపుకోవడమే కాకుండా, తలసేమియా బాధితుల సంఖ్యను తగ్గించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సంకల్ప సంస్థ గత 16 ఏళ్లుగా అందిస్తున్న సేవలు మార్గదర్శనీయం అని కొనియాడారు. రక్తం కొరతతో ఏ ఒక్క తలసేమియా చిన్నారి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తున్నామని, భవిష్యత్తులోనూ తమ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడవచ్చనే అవగాహనను ప్రతి ఒక్కరిలోనూ పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. తలసేమియా బాధితులకు మెరుగైన జీవనాన్ని, భరోసాని అందించడమే మనందరి ప్రధాన లక్ష ్యం కావాలని ఆకాంక్షి ంచారు.

**పిల్లల ఆరోగ్యంతో పాటు ఉన్నత భవిష్యత్తు ముఖ్యం**

:సమాజంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను అధిగమిస్తూ పిల్లలు ఉన్నతమైన భవిష్యత్తును సాధించాలని ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్) డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. సొంత కుటుంబ సభ్యుల సమస్యలనే పట్టించుకోలేని వర్తమాన సమాజంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు రవి, అనిత బాధ్యతాయుతంగా పిల్లల సంక్షేమం కోసం సేవలు అందించడం విశేషమన్నారు. పిల్లలను సమాజంలో ఇతరులతో సమానంగా చూడాలని, వారి ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల సమాజం సానుకూల దృక్పథంతో




ముందుకు రావాలన్నారు.

**పిల్లలతో ముఖాముఖి.**

.కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కిరణ్ కుమార్ తలసేమియా చిన్నారులతో నేరుగా ముచ్చటించి, వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తమ లక్ష్యాలను సాధించాలని, పూర్తి ధైర్యవంతులుగా ఎదగాలని సూచించారు. ఏఆర్ ఆర్ఐ కామరాజు మాట్లాడుతూ... తలసేమియా చిన్నారులకు ఎప్పుడు రక్తం అవసరమైనా రక్తదానం చేసేందుకు తాము సిద్ధంగా ఉంటామని అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించే సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థకు సహకారం అందిండం ద్వారా తాము సేవలో భాగం అవుతున్నామని, ఇది మానసిక సంతృప్తినిస్తుందని అన్నారు. అనంతరం రక్తదాతలను, చిన్నారుల కోసం సంస్థకు సహకారం అందిస్తున్న దాతలను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో చిన్నారులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీ ్రదీప, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, ప్రముఖ విద్యావేత్తలు భాగ్య, మమత, సామాజికవేత్త అనురాధ, సంస్థ బాధ్యులు పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, ఆర్.కస్తూరి, పి.వంశీకిరీటి, సువర్ణకుమారి, ఏఆర్ కానిస్టేబుల్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పట్ల నిరక్ష్యం వహిస్తే సహించం

**ఖమ్మం అర్బన్, ఆగస్టు 30(ప్రభాత వార్త )**

జర్నలిస్టుల పట్ల నిరక్ష ్యం వహిస్తే సహించేది లేదని జర్నలిస్టులను సమీకరించి పోరుబాట పడతామని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ హెచ్చరించారు. జర్నలిస్టులు ఎప్పుడు అడిగిన ప్రభుత్వం కాదనడం లేదని కానీ పని కూడా పూర్తి చేయడం లేదని ఖమ్మంలో ప్రభుత్వం కేటాయించిన స్థలం ఉండి అర్హులైన జర్నలిస్టుల జాబితా అధికారుల వద్ద ఉన్నా కూడా నిర్ణయం తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) నగర కమిటీ సమావేశం ఆదివారం స్థానిక మాంగళ్య ఫంక్షన్ హాల్లో జరిగింది. నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వేణుగోపాల్ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాట చరిత్ర ఐజెయు సొంత మని పూర్వపు ఆంధ్రప్రదేశ్లో లో కానీ ఇప్పటి తెలంగాణలో కానీ జర్నలిస్టులకు అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకం ఐజెయు పోరాట ఫలితంగానే వచ్చిందన్నారు. హెల్త్ కార్డుల విషయంలో ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డుల ద్వారా జర్నలిస్టులకు వైద్యం అందే ఏర్పాటు చేస్తామన్న హామీని ప్రస్తుత ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది జర్నలిస్టులు అనారోగ్య కారణాలతో చనిపోయారని ఇప్పటికైనా అనారోగ్యం బారీన పడిన జర్నలిస్టులను ఆదుకునేందుకు హెల్త్ కార్డులను తక్షణం జర్నలిస్టులకు అందించాలన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ముఖ్యంగా తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పింఛన్ స్కీంను అమలు చేస్తున్నారని రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ఐజెయు డిమాండ్ చేస్తుందన్నారు.. జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్ల స్థలాల సాధన పూర్తి భద్రత లక్ష ్యంగా ఐజెయు పని చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి మహేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, నగర కోశాధికారి ఏలూరి వేణుగోపాల్, నాయకులు మాధవరావు, వివిధ పత్రికల బ్యూరోలు ఎస్ కె మోహీనుద్దీన్, సత్యనారాయణ, నగర కమిటీ సభ్యులు, వివిధ చానెళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం

### .. నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై..

### భోజన విరామంలో నిరసనలు

**కొత్తగూడెం, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న నిర్వహించనున్న 'పెన్షన్ విద్రోహ దినం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజీఈజేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ సంఘం వెంకట పుల్లయ్య పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని టీజీఓస్ జిల్లా కార్యాలయంలో శనివారం రాత్రి టీజీఈజేఏసీ భాగస్వామ్య సంఘాల ప్రతినిధులతో జిల్లా జేఏసీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 నుంచి నియమితులైన ఉద్యోగులకు అమలు చేస్తున్న సీపీఎస్ విధానంలో ఉద్యోగులకు తగిన సామాజిక భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల భవిష్యత్తు, వారి కుటుంబాల ఆర్థిక భద్రతను దృష్టిలో పెట్టుకుని సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి



వి ద.ˇ ం ల క ˇ ం వొ జ ర ు కా వా ల ని, మధ్యాహ్న భోజన విరామ సమయంలో తమ కార్యాలయాలు, పని ప్రదేశాల వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజు, జేపీసీ నాయకులు విజయలక్ష్మి, ఎస్. వెంకటేశ్వర్లు, వెస్లీ, డి. వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, బి. రవి, సరియా, శ్రీరాములు, మోహన్, నాగు నాయక్, బండి వెంకటేశ్వర్లు, రమేష్, నాగేశ్వరరావు, మూర్తి, రాజు, ఉష తదితరులు పాల్గొన్నారు.ఇదే వార్తను కావాలంటే ఇంకా పదునైన హెడ్డింగ్‌తో, ఫ్రంట్‌పేజ్ హైలైట్ ఐటమ్ తరహాలో కూడా రూపొందించవచ్చు.




## మార్పు కోసమే ఢిల్లీ పోరు యాత్ర..

### • భద్రాద్రి జిల్లా నుంచి 500 మంది తరలింపు

### నెల రోజుల ప్రచారానికి భారీ స్పందన



**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

దేశంలో మార్పు కోసమే ఢిల్లీ వేదికగా భారీ పోరాట యాత్ర, బహిరంగసభ జరుగుతోందని, ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి 500 మంది కార్మికులు, రైతులు, విద్యార్థులు, మహిళలు తరలివెళ్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా తెలిపారు. జిల్లా నుంచి ఢిల్లీకి తరలివెళుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నెల రోజులుగా జిల్లాలోని గ్రామాలు, బస్తీలలో నిర్వహించిన ప్రచార కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ఈ నెల 6 నుంచి 14 వరకు నిర్వహించిన జన చైతన్య యాత్రలతో ప్రజల్లో చైతన్యం పెరిగిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రైతాంగం, కార్మిక వర్గం, విద్యార్థులు, మహిళలు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఢిల్లీలో జరిగే పోరాటంలో జిల్లా ప్రతినిధులు క్రియాశీలకంగా పాల్గొంటారని, అక్కడ తీసుకునే నిర్ణయాల అమలుకు భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, జిల్లా నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఉప్పుశెట్టి రాహుల్, కంచర్ల జమలయ్య, మువ్వా వెంకటేశ్వరరావు, డి సుధాకర్, రాజబాబు, సర్పంచులు, కార్పొరేటర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాస ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.



**పాల్వంచ,ఆగస్టు 30,ప్రభాత వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని గాంధీనగర్ 44వ డివిజన్‌లో 1951లో ప్రతిష్ఠించబడిన శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాస ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.నెలరోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక పూజల్లో భాగంగా శ్రావణమాసం మూడో ఆదివారం అమ్మవారికి విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారికి పానకాలు సమర్పించి, సంప్రదాయం ప్రకారం మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గడ్డం భాస్కర్ దాసు,ఆలయ ధర్మకర్త చింతలచెరువు రామ్మూర్తి దంపతులు,సీహెచ్ శకుంతల దంపతులు,దాట్ల ముత్తమ్మ దంపతులు పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కరుణాకటాక్షాలకు పాత్రులయ్యారు.

## పెద్దమ్మగుడికి పోటెత్తిన భక్తజనం.

### బోనాలు,మొక్కులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు.



**పాల్వంచ, ఆగస్టు 30,ప్రభాత వార్త:**

స్థానిక శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. పరిసర గ్రామాలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలల నుంచి,ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.బోనాలు సమర్పించి,తమ కుటుంబాల ఆయురారోగ్యాలు,సుఖసంతోషాల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు.భక్తులు అన్నప్రాశనలు, వాహనపూజలు,తలనీలాలు,ఒడిబియ్యం, చీరలు, కనుములు తదితర మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శన క్యూలైన్లు,ఉచిత పులిహోర ప్రసాదం,తాగునీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

## హైదరాబాద్‌లో యువతి అనుమానాస్పద మృతి

### .. చౌటిగూడెం యువతి ఊకే శిరీష మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి



**ములకలపల్లి ఆగస్టు 30 ప్రభాతవార్త :**

ఉపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లిన ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన ఊకే శిరీష (21) అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందడం మండలంలో విషాదాన్ని నింపింది. తుక్కుగూడలోని ఓ ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌లో నర్సుగా పనిచేస్తున్న శిరీష మృతి చెందిన విషయం శనివారం వెలుగులోకి వచ్చింది.కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఉపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లిన శిరీష నర్సుగా పనిచేస్తూ కుటుంబానికి అండగా నిలిచింది. కొంతకాలం క్రితమే తండ్రి మృతిచెందగా, తల్లి కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నట్లు సమాచారం. కుటుంబ బాధ్యతలను మోస్తున్న యువతి అనూహ్యంగా మృతిచెందడంతో చౌటిగూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శిరీష మృతికి గల కారణాలను పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఘటనకు ఎవరైనా బాధ్యులుగా తేలితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.శిరీష మృతివార్త తెలుసుకున్న తెలంగాణ ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, న్యాయవాది ఊకే రవి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లారు. శిరీష మృతిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను గుర్తించి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని ఊకే రవి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, అధికారులు అండగా నిలిచి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



## సుజాతనగర్ లో కన్నుల పండుగగా బోనాలు..



**.సుజాతనగర్ 30 ఆగస్టు ప్రభాత వార్త.**

సుజాతనగర్ 21వ డివిజన్ పరిధిలో బోనాల పండుగ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ జరిగాయి. స్థానిక కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి సాయి కుమార్ దంపతుల నివాసం నుంచి ప్రారంభమైన బోనాల ఊరేగింపులో స్థానిక ప్రజలు, మహిళలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.మహిళలు సంప్రదాయ దుస్తుల్లో తలపై బోనాలు ధరించి, డప్పుల చప్పుళ్లు, మేళతాళాల నడుమ ఉత్సాహంగా ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తిగీతాలు, మంగళవాయిద్యాల మోతలతో సుజాతనగర్ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ వేడుకల్లో చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు సైతం ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి మాట్లాడుతూ.. బోనాల పండుగ కేవలం ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాకుండా, ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరియు పరస్పర సహకారానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. అందరూ కలిసికట్టుగా పండుగలో పాల్గొనడం తమ ప్రాంత ప్రజల ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆమె వెల్లడించారు

## మట్టి ట్రాక్టర్ కింద పడి ఇద్దరి దుర్మరణం.



**ఎర్రుపాలెం,ఆగస్ట్ 30: ప్రభాతవార్త .**

మట్టి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను బైక్ ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన విషాద ఘటన మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. కళ్లముందే ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్థుల వివరాల ప్రకారం.. బుచ్చిరెడ్డిపాలెంలోని దేవాలయం వెనక రోడ్డులో మట్టిలోడుతో





ట్రాక్టర్ వెళ్తోంది. అదే సమయంలో పెసరమిల్లి నాగరాజు(34), కొరకొప్పుల రమేష్(42) బైక్‌పై ఎదురుగా వస్తున్నారు.ఈ క్రమంలో ట్రాక్టర్, బైక్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాద ధాటికి బైక్‌పై ఉన్న ఇద్దరూ ట్రాక్టర్ కింద పడటంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. బనిగండ్లపాడు గ్రామానికి చెందిన బుడం రాజేష్ ట్రాక్టర్ను , డ్రైవర్ బలుసు పాటి లోర్దయ . సమాచారం అందుకున్న ఎస్సై ఎం.రమేష్‌కుమార్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.జేసీబీ సహాయంతో ట్రాక్టర్‌ను తొలగించి మృతదేహాలను వెలికితీశారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రమాదంలో మృతిచెందిన నాగరాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రమేష్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబాలకు అండగా ఉన్న ఇద్దరూ ఒకేసారి మృతిచెందడంతో వారి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.అనుకోని ప్రమాదంతో బుచ్చిరెడ్డిపాలెంలో విషాద వాతావరణం నెలకొంది.

## సవాళ్లను ఎదుర్కొంటూ సమర్థవంతంగా పనిచేయాలి

### ఠాణాను ఆకస్మిక తనిఖీడి.ఎస్.పి వెంకన్న బాబు



**ఆళ్లపల్లి30ఆగష్టు ప్రభాతవార్త:**

ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ఆళ్లపల్లి స్థానిక ఠాణాను ఆదివారం డి. డి.ఎస్.పి వెంకన్న బాబు ప్రతి సంవత్సరం తనిఖీలో భాగంగా ఈ సంవత్సరంలో యధావిధిగా తనిఖీ చేశారు.పెండింగ్‌లో ఉన్న కేసుల నేరాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరగా కేసులను పరిశీలించాలని సిబ్బందికి సూచించారు పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాలు నియంత్రణ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా క్రమశిక్షణతో పనిచేసి ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ స్థానిక ఎస్సై సోమేశ్వర్ సిబ్బంది పాల్గొన్నారు.

## బోనకల్‌లో ఘనంగా ముత్యాలమ్మ శ్రావణమాసం ఉత్సవాలు



**బోనకల్, ప్రభాతవార్త :**

బోనకల్ గ్రామంలో గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి శ్రావణమాసం ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, పుష్పమాలలు, నూతన వస్త్రాలతో అమ్మవారిని అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఉత్సవ కార్యక్రమాల్లో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.శ్రావణమాసంలో గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, గ్రామ ప్రజల ఐక్యత, శాంతి, సౌభాగ్యాలు మరింత వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో గ్రామస్తులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## బోనకల్‌లో ఘనంగా సేవాలాల్ మహారాజ్ కులదైవం ఉత్సవాలు



**బోనకల్, ప్రభాతవార్త :**

బోనకల్ గ్రామంలోని గిరిజన బంజారా సమాజం ఆధ్వర్యంలో కులదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ పాల్గొని సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడిగా నిలిచారని, సత్యం, ధర్మం, సేవ, ఐక్యత, మానవతా విలువలను సమాజానికి చాటిచెప్పారని అన్నారు. ఆయన బోధనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.సేవాలాల్ మహారాజ్ చూపిన సత్యం, ధర్మం, ఐక్యత మార్గంలో నడుస్తూ సమాజంలో పరస్పర గౌరవం, సోదరభావం పెంపొందించుకోవాలని వారు ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సేవాలాల్ మహారాజ్‌ను ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన పెద్దలు, మహిళలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సేవాలాల్ మహారాజ్ నామస్మరణతో గిరిజన కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.




## సత్యానందం కుటుంబానికి భాగం ఆర్థిక సాయం



**బోనకల్, ప్రభాతవార్త :**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాత్రికేయుడు మందా సత్యానందం కుటుంబానికి భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్నారై భాగం రాకేష్ రూ.10 వేల ఆర్థిక సాయం అందించగా, ఆయన మిత్రుడు రవికుమార్ రూ.2 వేల ఆర్థిక విరాళాన్ని అందించారు. ఆదివారం ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణ, రవికుమార్‌లు సత్యానందం స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా సత్యానందం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.12 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ.. సత్యానందం కుటుంబానికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. సత్యానందం పిల్లల చదువులకు తమవంతు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు, సేవాభావంలో భాగం సేవా ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు బానోతు శ్రీను, డేగల వేలాద్రి, సత్యానందం కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవ్ ను ఆశీర్వదించిన మల్లెంపాటి

**కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్ లో చల్లా కిరణ్ కీర్తన దంపతుల కుమారు డు చిరంజీవి వైభవ్ అన్న ప్రాసన వేడుక



ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, ఖమ్మం కార్పొరేటర్ పోట్ల వీరేందర్, ధారావత్ కోటియా నాయక్, బత్తుల పుల్లయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ బత్తుల రాంబాబు, వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు సిహెచ్ రవి, కే.రామారావు,రాయల వీరన్న,చల్లా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## . రైతు ఆత్మహత్య

**ప్యాల్వంచ,ఆగస్టు 30, ప్రభాత వార్త:**

మండలంలోని మందిరకలపాడు గ్రామంలో ఓ రైతు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన విషాదాన్ని నింపింది.పోలీసుల వివరాల ప్రకారం, కుంజ నరసింహారావు (48) గత కొంతకాలంగా మద్యానికి బానిసై వ్యవసాయ పనులకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటున్నాడు శనివారం మధ్యాహ్నం మద్యం మత్తులో కిందపడటంతో గాయాలపాలై ఇంటికి వచ్చాడు. దీనిపై భార్య జోగమ్మ మందలించగా, మనస్తాపానికి గురైన నరసింహారావు ఇంటి ముందు గదిలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.సాయంత్రం కుమార్తె ఇంటికి వచ్చి చూడగా నరసింహారావు ఉరికి వేలాడుతూ కనిపించడంతో కుటుంబ సభ్యులు కిందకు దించి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.మృతుడి కుమారుడు కుంట ఇడమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పాల్వంచ రూరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.కుటుంబ సభ్యులు ఎవరిపైనా అనుమానం వ్యక్తం చేయలేదని పోలీసులు తెలిపారు.

వార్త



# రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయం

**విద్యా, వైద్యం, రహదారి, నీటిపారుదల రంగాల అభివృద్ధికి భారీగా నిధులు...**

**2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు కృషి....**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన భట్టి**



చింతకాని. ప్రభాతవార్త ఆగస్టు 30

దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారూ మండలం లో ప్రజలకు అవసరమైన రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వ్యవసాయ రంగాలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.మండలంలోని కొదుమూరు ఎస్సీ కాలనీలో రూ.66 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, లచ్చగూడెంలో రూ.29 కోట్లతో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి, రూ.1.75 కోట్లతో లచ్చగూడెం -నేరడ పీఆర్ రహదారి వరకు చింతకాని- వందనం ఆర్అండ్‌బీ రహదారి నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ.7 కోట్లతో లచ్చగూడెం-అనంతారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు చింతకాని ఎస్సీ కాలనీలో రూ.44 లక్షలతో, నాగిలిగొండ ఎస్సీ కాలనీలో రూ.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, నాగిలిగొండ నుంచి తూటికుంట్ల వరకు రూ.5.25 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ నేటి ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమం కోసం అనేకకార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, 53 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం క్రింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు.ఇండ్లు లేని నిరుపేదలకు ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఇప్పటి వరకు 7 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు నిరుద్యోగ యువత కోసం తొలి ఏడాదిలో 70 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా క్రింద రికార్డు సమయంలో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సహాయాన్ని కేవలం 9 రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని అన్నారు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం పెట్టిన వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది పేద విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించామని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని చెప్పారు.విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు చర్యలు:విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ 100 ఇంటిగ్రేటెడ్ గురుకులాలను మంజూరు చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని రూ.200 కోట్ల నిధులతో 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒకే కుటుంబంలా కలిసి చదువుకునేలా ఈ పాఠశాలలను నిర్మిస్తున్నామని, తద్వారా సామాజిక మార్పుకు నాంది పలుకుతున్నామని తెలిపారు. తెలంగాణలో మరో 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను మంజూరు చేశామని అన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలను 40 శాతం, కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచామని తెలిపారు.రోడ్లు, నీటిపారుదల, వైద్య రంగాలకు భారీగా నిధులు:రాష్ట్రంలోని రహదారి నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు రూ.90 వేల కోట్లతో పలు ప్రణాళికలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులకు మరో రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అవసరమైన భూసేకరణను పూర్తిచేయడానికి భారీ ఎత్తున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు అత్యాధునిక ఆసుపత్రులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని, అదనంగా 14 వేల పడకలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు.మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు.. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా:మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలను వడ్డీ లేకుండా అందిస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. వడ్డీ లేని రుణాల పరిమితి ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ బీమా పథకం క్రింద రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని అన్నారు దేశంలో మరేరాష్ట్రంలో లేని విధంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వ్యతిరేకంగా కొంతమంది రాజకీయ వ్యక్తులు కృషి చేస్తున్నారని, వారి వలలో ప్రజలు పడవద్దని డిప్యూటీ సీఎం సూచించారు 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తామని,అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా అని, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేసేందుకు బాటలు వేస్తున్నామని అన్నారు ప్రపంచంలో అభివృద్ధి చెందిన జపాన్, కొరియా వంటి దేశాలతో తెలంగాణ పోటీ పడే విధంగా రాష్ట్రాన్ని నిలిపేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో క్యాబినెట్, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్,సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, విద్యుత్ శాఖ సీఈ అశోక్, ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్అండ్‌బీ ఎస్ఈ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, సీపీఓ శ్రీనివాస్, హౌజింగ్ పీడీ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గోదావరి మాతకు దివ్య హారతులు

**గోదావరి తీరాన భక్తి పారవశ్యం**



భద్రాచలం కల్చరర్, ఆగస్టు 30(ప్రభాతవార్త):

భద్రాచలం దివ్యక్షేత్రంలోని పుణ్య గోదావరి స్నానఘట్టాల వద్ద శ్రావణ బహుళ విదియ ఆదివారం శ్రావణ మంగళ గౌరీ, శ్రావణ మహాలక్ష్మి ్మ ప్రీత్యర్థం గోదావరి నదీహారతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భద్రాద్రి పురోహితుల సంఘం అధ్యక్షుడు రామవజల రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గోదావరి కరకట్ట వద్దనున్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం నుంచి పురోహితులు గోదావరి మాతకు, శ్రీ సీతారామచంద్రస్వామివారికి భక్తి శ్రద్ధలతో హారతులు సమర్పించారు. అనంతరం గోదావరి నదీహారతి విశిష్టతను భక్తులకు వివరించారు.కార్యక్రమంలో గణపతి పూజ, దీపోత్సవం నిర్వహించి, పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారు. లోకకళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ నదీహారతి కార్యక్రమంలో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందాలని రవికుమార్ కోరారు.గోదావరి మాత ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం శాంతి మంత్ర పఠనం నిర్వహించి పాపకొల్లు వీరభద్ర శర్మ ప్రసాదాన్ని సమర్పించగా, భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.నదీహారతి కార్యక్రమానికి అవసరమైన పూజా సామగ్రిని రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్, భద్రాచలం వారు అందించారు. కార్యక్రమంలో పురోహితులు పవన్ కుమార్ శర్మ, తిరుపతిరావు, పీవీఎస్ఎన్ రెడ్డి, రామకృష్ణ, శివబాబు, చంద్రశేఖర్, రామ్‌చరణ్ తేజ, రామాచారి తదితరులతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించం

**ఇండ్ల స్థలాలు, సంక్షేమం కోసం పోరాటం**

**అక్టోబర్ లో పోరాట కార్యాచరణ**

**సెప్టెంబర్‌లో సభలు, సమావేశాలు**

**ఐజేయు సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్**




ఖమ్మం అర్బన్, ఆగస్టు 30(ప్రభాత వార్త )

జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జర్నలిస్టులను సమీకరించి పోరుబాట పడతామని టియుడబ్ల్యూజె (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ హెచ్చరించారు. జర్నలిస్టులు ఎప్పుడు అడిగిన ప్రభుత్వం కాదనడం లేదని కానీ పని కూడా పూర్తి చేయడం లేదని ఖమ్మంలో ప్రభుత్వం కేటాయించిన స్థలం ఉండి అర్హులైన జర్నలిస్టుల జాబితా అధికారుల వద్ద ఉన్నా కూడా నిర్ణయం తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. టియుడబ్ల్యూజె (ఐజేయు) నగర కమిటీ సమావేశం ఆదివారం స్థానిక మాంగళ్య ఫంక్షన్ హాల్లో జరిగింది. నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వేణుగోపాల్ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాట చరిత్ర ఐజేయు సొంత మని పూర్వపు ఆంధ్రప్రదేశ్లో లో కానీ ఇప్పటి తెలంగాణలో కానీ జర్నలిస్టులకు అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకం ఐజేయు పోరాట ఫలితంగానే వచ్చిందన్నారు. హెల్త్ కార్డుల విషయంలో ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డుల ద్వారా జర్నలిస్టులకు వైద్యం అందే ఏర్పాటు చేస్తామన్న హామీని ప్రస్తుత ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది జర్నలిస్టులు అనారోగ్య కారణాలతో చనిపోయారని ఇప్పటికైనా అనారోగ్యం బారీన పడిన జర్నలిస్టులను ఆదుకునేందుకు హెల్త్ కార్డులను తక్షణం జర్నలిస్టులకు అందించాలన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ముఖ్యంగా తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పింఛన్ స్కీంను అమలు చేస్తున్నారని రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ఐజేయు డిమాండ్ చేస్తుందన్నారు. ఖమ్మం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య రెండు దశాబ్దాలుగా పెండింగ్లో లో ఉందని ఐజేయు పోరాట ఫలితంగా 23 ఎకరాల స్థలాన్ని సొసైటీకి ఇస్తూ గత క్యాబినెట్ తీర్మానం చేసిందని దానిని జర్నలిస్టులకు అందించేందుకు సత్వరం చర్యలు చేపట్టాలన్నారు. ఐజేయు మంత్రుల హామీ మేరకు కొంత సమయం ఇచ్చామని మరింత తాత్సరం చేస్తే పోరాట బాట పడతామన్నారు. సెప్టెంబర్ మాసంలో అన్ని నియోజక వర్గాల సమావేశాలను పూర్తి చేసుకుని అక్టోబర్ లో ప్రభుత్వ తీరును బట్టి పోరాట కార్యాచరణ ప్రకటిస్తామని వేణుగోపాల్ తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్ల స్థలాల సాధన పూర్తి భద్రత లక్ష్యంగా ఐజేయు పని చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని మురారి, హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి మహేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, నగర కోశాధికారి ఏలూరి వేణుగోపాల్, నాయకులు మాధవరావు, వివిధ పత్రికల బ్యూరోలు ఎస్ కె మోహినుద్దీన్, సత్యనారాయణ, నగర కమిటీ సభ్యులు, వివిధ చానెళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ సందర్భంగా డాక్టర్ గిరిసింహారావుకు ఘన సన్మానం



ఖమ్మం టౌన్, ఆగస్టు 30(ప్రభాతవార్త):

ఖమ్మం ఆర్టీసీలో పదవీ విరమణ చేస్తున్న డాక్టర్ గిరిసింహారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ తుమ్మల యుగేందర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తుమ్మల యుగేందర్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థకు డాక్టర్ గిరిసింహారావు అందించిన విలువైన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన మిగతా జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతరావు, కామర్తపు మురళి, షేక్ ముజీబ్ తదితరులు పాల్గొని డాక్టర్ గిరిసింహారావును సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ గిరిసింహారావు భవిష్యత్ జీవితం ఆనందమయంగా, ఆరోగ్యకరంగా సాగాలని పలువురు ఆకాంక్షించారు.

# భద్రాచలంలో పారంపర్య వైద్యుల రాష్ట్ర మహాసభలు



**సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహణ**

**రాష్ట్రవ్యాప్తంగా 400 మంది వైద్యుల హాజరు**

కొత్తగూడెం, ఆగస్టు 30 ప్రభాతవార్త:

భారతీయ సనాతన సాంప్రదాయ వైద్య విధానాల పరిరక్షణ, ప్రచారం, పారంపర్య వైద్య పరిజ్ఞానాన్ని భావితరాలకు అందించే లక్ష ్యంతో పారంపర్య వైద్య మహాసంఘం (పీవీఎంఎస్) రాష్ట్ర మహాసభలను భద్రాచలంలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర సలహాదారు మొక్కల వెంకటయ్య, ఉపాధ్యక్షుడు వైద్య రామంచి శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ వైద్య సుగుణారావు పిలుపునిచ్చారు. ఆదివారం ఎస్సీబీ నగర్‌లో మొక్కల వెంకటయ్య ప్లాంటేషన్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. భారతీయ పారంపర్య వైద్యంలోని మూలాలు, మెళకువలు, అనుభవజ్ఞులైన వైద్యుల విజ్ఞానాన్ని పరస్పరం పంచుకుని భావితరాలకు అందించే ఉద్దేశంతో ఈ వైద్య విజ్ఞాన మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీతారాముల సన్నిధి భద్రాచలంలోని భక్త మార్కండేయ పద్మశాలి భవన్‌లో మూడు రోజులపాటు జరిగే మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 400 మంది పారంపర్య వైద్యులు హాజరవుతారని పేర్కొన్నారు. మహాసభలకు శైవ క్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ స్వామీజీ, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, సంఘ రాష్ట్ర నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వైద్య దొంత యాత్రి మహాఋషి, ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు, కోశాధికారులు టి. దుర్గారాణి, వి. అరుణ తదితరులు పాల్గొననున్నట్లు వెల్లడించారు. జిల్లా కార్యవర్గ సమావేశంలో మొక్కల రాజశేఖర్, చిన్నారి నైనిక రజువ, వైద్య వి. నరసింహారావు, ఎం.డి. ముస్తఫా, శంకర్ బంగారి, రాయి లక్ష్మి ్మ, దశరథ్ రజువ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# పొలం గట్టున ఆత్మీయ పలకరింపు

**శ్రమజీవుల చెంతకు చేరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

బోనకల్, ప్రభాతవార్త:

మండుటెండను సైతం లెక్కచేయకుండా రోజంతా పొలంలో చెమటోడ్చి పనిచేసిన ఆ శ్రమజీవులకు.. ఆదివారం ఓ మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాయన్నపేట శివారుల్లో కనిపించిన ఓ అరుదైన దృశ్యం అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకింది. నియోజక వర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు..



హంగూ ఆర్భాటాలకు దూరంగా, నేరుగా పంట పొలాల్లో కూలీ పనులు చేస్తున్న మహిళల వద్దకు వెళ్లారు.మధ్యాహ్న భోజనానికి సిద్ధమవుతూ క్యారేజీలు విప్పుకుంటున్న ఆడబిడ్డల మధ్యకు ఆయన ఓ సొంత అన్నలా అడుగులు వేశారు. హోదాను పక్కన పెట్టి.. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మీ ఇళ్లకు అందుతున్నాయా తల్లులారా? అంటూ ఆప్యాయంగా పలకరించారు. అధికార దర్పం హంగులు, ఆర్భాటాలు లేకుండా.. వారితో ఆత్మీయత మాట్లాడారు. భట్టి విక్రమార్కను తమ మధ్య చూసిన ఆ మహిళల ముఖాల్లో ఒక్క సారిగా ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం తమ జీవితాల్లో వచ్చిన మార్పులను చెబుతూ వారు భావోద్వేగానికి లోనయ్యారు. ఇప్పుడు ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం తోనే ఇంట్లో సంతోషంగా అన్నం వండుకుని తింటున్నాం.. మా పిల్లపాపలు కడుపునిండా అదే అన్నం తింటున్నారు అని చెప్పినప్పుడు వారి మాటల్లో కనిపించిన తృప్తి.. సంక్షేమ పథకాల అసలైన అర్థాన్ని కళ్లముందు నిలిపింది. కరెంటు బిల్లుల గురించి అడిగినప్పుడు.. మాకు రూపాయి బిల్లు కూడా రావడం లేదు సార్.. ప్రభుత్వమే ఉచితంగా ఇస్తోంది అని వారు చెప్పిన మాటల్లో.. ఎన్నాళ్లుగానో మోస్తున్న ఆర్థిక భారాన్ని దించుకున్న నిశ్చింత స్పష్టంగా కనిపించింది. ఇటీవల హైదరాబాద్‌కు కూలీ పనుల కోసం వెళ్లిన సందర్భాన్ని గుర్తుచేసుకున్న ఆ మహిళలు.. ఉచిత బస్సు ప్రయాణం తమకు ఎంతగానో ఉపయోగపడిందని ఆనందంగా చెప్పారు. ప్రయాణ ఛార్జీల కోసం ఖర్చయ్యే డబ్బు మిగలడం.. తమ కుటుంబ అవసరాలకు ఎంతో ఆసరాగా మారిందని కృతజ్ఞతతో తెలిపారు. ఇంది రమ్మ ప్రజాప్రభుత్వం అందిస్తున్న పథకాలు మా జీవితాల్లో నిజమైన వెలుగులు నింపుతున్నాయని శ్రమ జీవులు ఆనందంగా చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, మీరు ఉచితంగా పొందుతున్న ప్రతి పథకానికి మీ తరఫున ఆర్థిక శాఖ ఆయా శాఖలకు క్రమం తప్పకుండా నిధులు చెల్లిస్తోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించడం.. ఆ అవసరాలను తీర్చడం.. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఈ ప్రజా ప్రభుత్వం అసలైన బాధ్యతని డిప్యూటీ సీఎం అన్నారు.



# గిరిజన ఉద్యోగులు,ఉపాధ్యాయుల క్రీడా పోటీలు విజయవంతం

**క్రీడా స్ఫూర్తితో గెలుపోటములను స్వీకరించాలి ఐటీడీఏ పీఓ బి. రాహుల్**

పాల్వంచ,ఆగస్టు 30,ప్రభాతవార్త

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఉద్యోగులు,ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన క్రీడా పోటీలు ఆదివారం కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో విజయవంతంగా ముగిశాయి.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ మాట్లాడుతూ గెలుపోటములు సహజమని,ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు.ఇటువంటి పోటీలు గిరిజన ఉద్యోగులు,ఉపాధ్యాయుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని అన్నారు.డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ చందనా మాట్లాడుతూ గతంలో ఉద్యోగులు,ఉపాధ్యాయుల కోసం ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అరుదని,ప్రాజెక్టు అధికారి చొరవతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.హోరాహోరీగా సాగిన వాలీబాల్ పోటీల్లో ఏకలవ్య జట్టు విజేతగా నిలవగా,భద్రాచలం జట్టు రన్నరప్‌గా నిలిచింది.షటిల్ బ్యాడ్మింటన్,క్యారమ్స్ పోటీల్లో ఏటిడీఓ దమ్మపేట జట్టు ప్రథమ స్థానం,భద్రాచలం జట్టు ద్వితీయ స్థానం సాధించింది.అనంతరం వివిధ క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏటిడీఓలు ఎస్.చంద్రమోహన్,భారతీదేవి, రాధమ్మ, కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ హెచ్ఎం ఎస్.చందు, పీఈటీలు,పీడీలు, ఉపాధ్యాయులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో అబ్దుల్ నుమాన్‌కు రెండు స్వర్ణ పతకాలు,ఉత్తమ ప్రతిభ పురస్కారం

పాల్వంచ, ఆగస్టు 30, ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని కాటేదాన్ క్రీడా సముదాయంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ ఓపెన్ ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్, కుంగ్ ఫూ,కరాటే,తైక్వాండో ఛాంపియన్‌షిప్-2026 పోటీల్లో పాల్వంచకు చెందిన బాల క్రీడాకారుడు అబ్దుల్ నుమాన్ అద్భుత ప్రతిభ కనబరిచాడు.పాల్వంచకు చెందిన నవోదయ కరాటే సంస్థలో మాస్టర్ రాంబాబు శిక్షణలో సాధన చేస్తున్న అబ్దుల్ నుమాన్ ఈ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని కటా మరియు ఆయుధ కటా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలు సాధించాడు.అలాగే అతని విశిష్ట ప్రదర్శనను గుర్తించిన నిర్వాహకులు ఉత్తమ ప్రతిభ పురస్కారంతో సత్కరించారు.చిన్న వయసులోనే అంతర్జాతీయ వేదికపై రెండు స్వర్ణ పతకాలు,ఉత్తమ ప్రతిభ పురస్కారం సాధించడం పట్ల నవోదయ కరాటే సంస్థ మాస్టర్ రాంబాబు,తల్లిదండ్రులు,క్రీడాభిమానులు



హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ పోటీల్లో రాణించి పాల్వంచ,తెలంగాణ,దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఆదివాసీ హక్కుల కోసం మార్చ్.



**పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 30.** సెప్టెంబర్ 7న ఏటూరునాగారంలో నిర్వహించనున్న ఆదివాసీ మార్చ్‌ను విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా మైపతి అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన ఆదివారం మండల పరిధిలోని జానంపేట, చెగర్లా గ్రామాల్లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆదివాసీ మార్చ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగబద్ధమైన చట్టాల అమలు, భూమి హక్కులు, ఉద్యోగాలు, రిజర్వేషన్లు, సాగునీరు, ఉపాధి అవకాశాల కోసం ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ రక్షణ, పీసా చట్టం, అటవీ హక్కుల చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోడు సాగు చేస్తున్న అర్హులైన ఆదివాసీ రైతులకు హక్కు పత్రాలు అందించాలని, గిరివికాస్ పథకం లో బోర్లు మంజూరు చేయాలని, గోదావరి జలాలను ఆదివాసీ ప్రాంతాల సాగునీటి అవసరాలకు వినియోగించాలని కోరారు. బిటిపిఎస్, కేటిపిఎస్, ఐటీసీ బిపిఎల్, సింగరేణి తదితర సంస్థల్లో ఆదివాసీలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టాలన్నారు. సెప్టెంబర్ 7న ఏటూరునాగారం, 16న ఉట్నూర్, 21న భద్రాచలం, 28న మన్ననూరులో ఆదివాసీ మార్చ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. పినపాక, కరకగూడెం తదితర మండలాల నుంచి ఆదివాసీ ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని అయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అలెం కోటి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలెబోయిన వెంకటనారాయణ, పినపాక మండల అధ్యక్షులు కబ్బాక రమేష్, తుడుందెబ్బ నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అశ్వాపురంలో ఘనంగా మిలాద్‌ఉల్ నబి వేడుకలు.



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 30:** అశ్వాపురం మండల కేంద్రంలోని జామా మసీద్ ఆవరణంలో అశ్వాపురం జామా మసీద్ కమిటీ, మిలాద్ ఉన్ నబీ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త 1501వ జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా (ఫాతియా) ప్రార్థన అనంతరం జామా మసీదు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు అక్కడ నుండి గౌతమి నగర్ కాలనీ గేటు వరకు మహమ్మద్ ప్రవక్త నినాదాలతో భారీ ప్రదర్శన ర్యాలీ చేపట్టారు. అనంతరం మత గురువు నసీర్ సుభాని మాట్లాడుతూ, మహమ్మద్ ప్రవక్త సూచించిన సద్ మార్గాలలో ప్రతి ఒక్క ముస్లిం సోదరులు సోదరిమణులు పాటిస్తూ తోటి వారి పట్ల జాలీ, దయ, కర్తతో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ, ఆకలితో ఉన్న వారిని వారి ఆకలి బాధను తీరుస్తూ, జీవనం కొనసాగించాలని సూచించారు. సమస్త మానవాళి శాంతి, సౌభాగ్యాలతో, జీవనం కొనసాగించాలని ప్రార్థించారు. అనంతరం మండలంలోని ముస్లిం కుటుంబాలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు, మత పెద్దలు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంఆర్ పిఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక.



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 30:** పీడిత వర్గాల హక్కుల సాధన, సామాజిక సమానత్వం కోసం ఐక్యంగా ఉద్యమించాలని భద్రాద్రి కొత్తగూడెం ఎంఆర్ పిఎస్ ఎంఎస్ పి అనుబంధ సంఘాల జిల్లా ఇన్‌చార్జి ములకలపల్లి రవి మాదిగ, ఇసంపల్లి కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. అశ్వాపురం మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎం ఎస్పిజిల్లా అధ్యక్షులు ఇసంపల్లి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న గ్రామ, మండల స్థాయి నూతన కమిటీల నిర్మాణంలో భాగంగా అశ్వాపురం ఎంఆర్ పిఎస్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈసంపల్లి కృష్ణ, ములకలపల్లి రవి మాట్లాడుతూ అసమానతలు, అస్పృశ్యత, ఆర్థిక వివక్ష, మతపరమైన వివక్షకు తావులేని సమాజ నిర్మాణమే మన లక్ష్యమని, పీడిత వర్గాల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త తన బాధ్యతను గుర్తించి పనిచేయాలన్నారు. హక్కులు ఎవరో ఇచ్చేవి కావని, ఐక్య పోరాటంతో సాధించుకోవాల్సి నవని సమాజంలో అట్టడుగు వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు లభించే వరకు మన పోరాటం ఆగకూడదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 9 న వరంగల్‌లో జరగను న్నఎంఆర్ పిఎస్ అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నూతన మండల కమిటీ మండల అధ్యక్షులుగా మిరియాల బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా వేల్పుల నరేష్, ప్రధాన కార్యదర్శి కంచర్ల రవి, అధికార ప్రతినిధిగా కోరగట్ల శివాజీ, కార్యవర్గ సభ్యులు గా గద్దల చందు, రావులపల్లి సాగర్, గద్దల అరవింద్, అలవాల నాగరాజు, తగిర్ల గణేష్ ముకిరిపూడి వెంకటేశ్వర్లు తదితరులు ఎన్నికయ్యారు.

# వణుకు పుట్టిస్తున్న వైరల్ జ్వరాలు

**ప్రతి ఇంట్లో ఒకరు జ్వర పీడితుడు**

**దోమల స్వైర విహారానికి బేజారవుతున్న జనాలు**

**కిటకిటలాడుతున్న ఆసుపత్రులు**

**మంథని ప్రభాతవార్త:** వాతావరణ పరిస్థితుల్లో మార్పుల వలన మంథని ప్రాంతంలో వైరల్ జ్వరాలు విజింభిస్తున్నాయి. ఈ వైరల్ జ్వరాల మూలంగా ప్రతి ఇంటిలో ఒకరు జలుపీడితుడుగా మారి మంచానికి పరిమితం అయిపోతున్నారు. పట్టణంలో, గ్రామాల్లో విచ్చలవిడిగా దోమలు స్వైర విహారం చేయడంతో దోమల బారిన పడ్డ వారంతా జ్వరాల బారిన పడుతున్నారు. మున్సిపల్ సిబ్బంది ఫాగింగ్ చేస్తున్న దోమలు మాత్రం యధావిధిగా తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అక్కడ దోమలు రెచ్చిపోయి ప్రజల పైన దాడులు చేస్తున్నాయి. దోమ కాటుకు గురైన ప్రజలు క్రమక్రమంగా జ్వర పీడితులుగా మారుతున్నారు. గ్రామాల్లో పట్టణాల్లో ఏఎన్ఎంలు సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో ప్రజలు జ్వరాల బారిన పడి ఆస్పత్రిల పాలవుతున్నారు. అందిన కాడికి దోచుకుంటున్న ప్రైవేట్ ఆసుపత్రిలు సీజనల్ జ్వరాలు రోజురోజుకు పెరిగిపోతుడటంతో ప్రజలు గ్రామాల్లోని పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించటంతో వారు స్థానిక ప్రజలను దోచుకుంటున్నారు. జ్వరం బారిన పడ్డవారు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్తే అక్కడ వారు నేరుగా సెలైన్ బాటిల్స్ పెట్టి అడ్డగోలుగా మందులు రాసి ఇంజక్షన్లిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు . దీనితో ప్రజలు అప్పులు చేసి ఆసుపత్రుల బిల్లులు చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్లన్నీ జ్వర పీడితులతో నిండిపోయి ఉంది. ఆసుపత్రి నుండి ఒకరు డిశ్చార్జ్ అయితే ఐదుగురు జ్వరంతో చేరుతున్నారు. పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి ప్రస్తుతం జ్వరాల సీజన్ కావడంతో ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని పలువురు వైద్యులు తెలిపారు. వర్షాకాలం కావడంతో మంచినీటి విషయంలో శ్రద్ధ వహించాలని కలుషిత నీరు తాగడంతో జ్వరాలు తో పాటు విరోచనాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని తాగే నీటి విషయంలో తప్పకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు. దోమలు రాకుండా చూసుకోవాలని ముఖ్యంగా చిన్నపిల్లలు ఉన్న ఇంటిలో దోమతెరలను ఉపయోగించుకోవాలని అన్నారు.




# మణుగూరులో క్యాన్సర్ బాధితుడికి నైనిష ఫౌండేషన్ ఆసరా



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30:** మణుగూరు మండలంలోని శేషగిరినగర్‌కు చెందిన క్యాన్సర్ బాధితుడు బాసిక సంతోష్‌కు నైనిష ఫౌండేషన్ సభ్యులు రూ. 3,000 ఆర్థిక సాయం అందించారు. సంతోష్ తీవ్రమైన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ, వైద్యా ఖర్చులకు దారిలేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం అతని వద్దకు వెళ్ళి ఈ సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ మట్టపల్లి సాగర్ యాదవ్, పోదిల వీరబాబు, మిట్టపల్లి గోపి, అడ్వకేట్ ఈర్ల రాము, ఉప్పాడి అనిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గని కార్మికులకు 25శాతం ఇంటీరియమ్ రిలీఫ్ చెల్లించాలి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు30:** 12వ వేతన ఒప్పందం పూర్తయ్యే వరకు దేశంలోని బొగ్గు గని కార్మికులకు, సింగరేణి కార్మికులకు 25 శాతం ఇంటీరియమ్ రిలీఫ్ (ఐ.ఆర్) చెల్లించాలని హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత డిమాండ్ చేశారు. ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ వేతన కమిటీ నియామకంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. అలాగే సింగరేణిలో 2024లో నోటిఫికేషన్ ఇచ్చిన జూనియర్ అసిస్టెంట్, సెక్యూరిటీ సహా ఇతర అంతర్గత ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేయాలని కోరారు. 202526 ఆర్థిక సంవత్సర లాభాల్లో కార్మికులకు 35 శాతం, కాంట్రాక్టు కార్మికులకు 10 శాతం వాటా చెల్లించాలని, లేనిపక్షంలోపోరాటాలు తప్పవని తెలిపారు.

# అన్నదానం



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 30:** టీ నరసాపురం మండలం మక్కినవారిగూడెం గ్రామానికి చెందిన మక్కిన యామిని (యోజి) జ్ఞాపకార్థం ఆమె భర్త రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం మణుగూరులోని సంతోష్ నగర్ శ్రీ విద్యాభ్యాస పాఠశాల విద్యార్థులకు 50 కిలోల బియ్యం అందించడంతో పాటు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. తొలుత యామిని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్.డి. నాసర్ పాషా, సామాజిక కార్యకర్త రావులపల్లి ముత్తమ్మ, పాఠశాల నిర్వాహకులు బి. జగన్మోహన్ రెడ్డి, సుహాసిని దేవి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అభ్యున్నతి, కార్మిక సంక్షేమంపై ఐఎన్టీయూసీ సమావేశం

## కొత్త గనులు ప్రారంభించి

## సంస్థ భవిష్యత్తును కాపాడాలి -

**రుద్రంపూర్, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మిక సంక్షేమం, యూనియన్ బలోపేతానికి చేపట్టాల్సిన విధివిధానాలపై కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్‌లో ఐఎన్టీయూసీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సింగరేణి ప్రస్తుత పరిస్థితులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. సింగరేణి భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన బొగ్గు గనులను ప్రారంభించి, సంస్థ అభివృద్ధికి దీర్ఘకాలిక



ప్రణాళికతో ముందుకు వెళ్లాలని రజాక్ పేర్కొన్నారు. కార్మికుల పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు, మారుపేర్ల సమస్య పరిష్కారం, సొంతింటి కల పథకం అమలు, 2025-26 సంవత్సరానికి సంబంధించిన ప్రాఫిట్ షేర్‌ను త్వరగా ప్రకటించి చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం ఏరియాలో అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న జనరల్ అసిస్టెంట్లకు సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ అవకాశాలు కల్పించాలని, గనులు, ఓపెన్‌కాస్ట్‌లు, వివిధ విభాగాల్లో ఉన్న కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వరరావుతో పాటు సెంట్రల్, బ్రాంచ్ కమిటీ సభ్యులు, ఫిట్ కార్యదర్శులు, అసిస్టెంట్ సెక్రటరీలు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# మండలంలో మరో కార్యదర్శి సంతకం ఫోర్జరీ

**! పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు...**
**.. రోజులు గడుస్తున్నా ఎస్సై పట్టించుకోవడం లేదంటూ కార్యదర్శిలు ఆరోపణలు...**
**.పంచాయతీ నివాస ధ్రువ పత్రాలలో కార్యదర్శుల సంతకాలు ఫోర్జరీ సంతకాలు. ఏవిని వాడుతున్న దళారులు**
**నకిలీ ధ్రువపత్రాలతో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధికారులను బురిడీ కొట్టిస్తున్న దళారులు..**
**దళారుల దందాకు మండలంలో కొందరి అధికారలు సహకరిస్తున్నట్లు ఆరోపణలు.**

**.. చంద్రుగొండ ప్రభాతవార్త**

చంద్రుగొండ మండలంలో రెండు నెలలు గడవకముందే మరోసారి పంచాయతీ కార్యదర్శి సంతకాలతో ఫోర్జరీ చేసి ప్రైవేట్ బ్యాంకులలో లోను తీసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది....వివరాల్లోనికి వెళితే.........

చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామపంచాయతీలో ఓ గిరిజన కుటుంబం కు చెందిన కొందరు మండలంలోని ప్రవేట్ బ్యాంకులలో లోన్లు ఇప్పిస్తున్న దళారులను ఆశ్రయించారు లక్షల్లో లోన్ ఇపిస్తే లక్షన్నర వరకు దళారులకు ఇచ్చే విధంగా ఒప్పందంతో కొందరి అమాయకుల నుండి ఒక్కొక్కరి వద్ద నుంచి లక్ష నుండి లక్షన్నర చొప్పున 10 నుండి 15 లక్షల వరకు వసూలు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఒప్పందంలో దళారులదే రిజిస్ట్రేషన్ ఖర్చు యితరిత్ర అన్ని ఖర్చులు భరించే అందుకు ఒప్పందాలతో మండలంలోని ఎక్కడ చూసినా ఇదే తరహా దందా సాగుతూ కొందరు అధికారుల స్టాంపులు వారి సంతకాలు ఫోర్జరీ చేస్తూ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఉన్న అధికారులను సైతం బురిడీ కొట్టిస్తూ ప్రవేట్ బ్యాంకులలో డాక్యుమెంట్స్ ఇస్తూ లక్షల రూపాయలు ఇప్పిస్తూ వారి వద్ద నుండి లక్షకి




తగ్గకుండా వసూళ్ల దందా మూడు పూలు ఆరుకాయలుగా సాగుతుంది వీరికి రిజిస్ట్రేషన్ ఫీజు మరియు ఇతర డాక్యుమెంట్స్ ఖర్చులను దలారులు చెప్పే మాటల్లోనే పరిశీలిస్తే 40 నుండి 50 వేల లోపే అవుతున్నా వీరు మాత్రం లక్ష నుండి లక్షన్నర వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

ఇంత పెద్ద మొత్తంలో దళారులకు రావడంతో కొందరు అధికారులను వారికి అనుకూలంగా ఉండేందుకు వారికి సైతం మామూలు ఇస్తూ వారి పాపంలో అధికారులకు కూడా పాలుపంచుతూ దళారులకు సహకరించని అధికారుల సంతకాలను మరియు వారి స్టాంపులను తయారుచేసి ప్రైవేట్ బ్యాంకుల్లో లోన్లు ఇస్తున్న క్రమంలో మద్దుకూరు గ్రామపంచాయతీ కార్యదర్శి సంతకం మరియు స్టాంపులను, చంద్రుగొండ గ్రామపంచాయతీ అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన ఓ దళారి లోన్లు ఇప్పిస్తున్న అతగాడు సహాయంతో నకిలీ నివాస ధ్రువ పత్రాన్ని తయారుచేసి తిరువూరులో ఓ ప్రైవేట్ బ్యాంకులో లోన్ తీసుకొనగా గత వారం రోజుల క్రితం మద్దుకూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి నకిలీ నివాస ధ్రువ పత్రం చూసి కార్యదర్శికి పంపించిగా దాన్ని పరిశీలించిన కార్యదర్శి కంగుదిన్నరూ వెంటనే గ్రామ పెద్దలతో పాటు ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారుల ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై సార్ లేరు రేపు రా ఎల్లుండి రా అంటూ మహిళ కార్యదర్శి అని కూడా చూడకుండా రోజుల తరబడి పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుకుంటూనారు అంటూ ఉన్నత అధికారుల ముందు కార్యదర్శి కన్నీటి పర్యాంతమైనట్లు తెలుస్తుంది.

ఇదే విషయంపై కార్యదర్శుల ను ప్రభాతవార్త తో మద్దుకూరు కార్యదర్శి మాట్లాడు తూ మా గ్రామ పంచాయతీలో ఉన్న కొందరు నివాస ధ్రువపత్రాలు కావాలని సంప్రదించారు వాటిలో అర్హులైన వారికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మ్యానువల్ నివాస ధ్రువ పత్రం ఇచ్చాము. అందు లోనే ఉన్న నా సంతకం మరియు స్టాంపులను ఫ్రోర్జరీ చేసి మరొకరి పేర్ల పై పత్రాలను సృష్టించి నకిలీ ధ్రువపత్రాలతో లోన్లు తీసుకున్న ధ్రువపత్రం నాకు రావడంతో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసమన్నారు. కనీసం మహిళా కార్యదర్శి అని కూడా ఎస్సైకి కనికరం లేదని అసంతృప్తి వ్యక్తం చేసినారు ఐదు రోజులు నుండి స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారు తప్ప ఇంతవరకు కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ చేయలేదని అన్నారు.

గ్రామపంచాయతీ ప్లాంటేషన్ నరికారు అని స్టేషన్లో కంప్లైంట్ ఇస్తే నెల పది రోజులకు తరువాత ఎస్సై ఎఫ్ఐఆర్ చేశారుగ్రామ కార్యదర్శి వీరు వెంకటాయ తండా గ్రామపంచాయతీ మా గ్రామపంచాయతీలో ప్రభుత్వ ప్లాంటేషన్ మొక్కలను నరికారు అని పోలీస్ స్టేషన్ లో జూన్ 31న ఫిర్యాదు చేస్తే రేపు రా మాపుర అంటూ గ్రామ సర్పంచును నన్ను స్టేషన్స్ చుట్టూ తిప్పుకుంటూ ఆగస్టు 4వ తారీఖున ఎస్సై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు అని అన్నారు. ఆ సమయంలో ఎస్సై మేము కూడా తమ తోటి ప్రభుత్వ ఉద్యోగులమని తెలిసి కూడా అవమానించేలా మీరు గతంలో ఒక్క ట్రెండు గంజాయి కేసుల్లో మాకు మీ కార్యదర్శులు సహకరించలేదు అందుకే ఇన్ని రోజులు తిప్పవలసి వచ్చింది అంటూ మండల స్థాయి అధికారుల సమక్షంలో అవమానించారని ఆవేదన వ్యక్తం చేసినా రు.

**ఎస్సై వేస్ట్..**

..పేరు చెప్పలేనీ మండల అధికారి చంద్రుగొండ మండలంలో ఉన్న ఎస్సై ఫ్రెండ్లీ ఎస్సై కాదు వేస్ట్ ఎస్ఐ అంటూ అసంతృప్తి వ్యక్తం చేసిన కార్యదర్శులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే కనీసం స్పందించరు మహిళలు అని కూడా చూడకుండా రోజులు తరబడి పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుకుంటూ తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ఆరోపించారు. ఏదో ఒక్కటి రెండు గంజాయి కేసుల్లో మా కార్యదర్శిలు సహకరించలేదని కక్ష సాధింపు చర్య చేస్తూ గతంలో వెంకటాయ తండా గ్రామపంచాయతీ సెక్రటరీ ఫిర్యాదు చేస్తే నెల 10 రోజులకు గాను ఎఫ్ఐఆర్ చేశారు గత ఐదు రోజుల క్రితం మద్దుకూరు గ్రామపంచాయతీ సెక్రటరీ తమ సంతకాన్ని ఫ్రోజరీ చేశారని ఫిర్యాదు చేస్తే ఇంతవరకి ఎఫ్ఐఆర్ చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేసినారు

.....ఎస్సై శివరామకృష్ణనీ వివరణ కోరగా... కార్యదర్శులు చెప్పేదంతా అవాస్తవము మద్దుకూరు గ్రామపంచాయతీ కార్యదర్శి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మాట వాస్తవమే అన్నారు కాస్త పని ఒత్తిడి వల్ల లేట్ అయింది అన్న మాట వాస్తవం సోమవారం అనగా నేడు వారు వస్తే ఎఫ్ఐఆర్ చేస్తామని అన్నారు.




## మంచినీటి ఎద్దడికి తక్షణ పరిష్కారం



**దమ్మపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

దమ్మపేట మండల పరిధిలోని మొద్దులగూడెం ఎస్సీ కాలనీలో గత రెండు రోజులుగా తాగునీటి ఎద్దడితో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ తక్షణమేస్పందించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేసే మన ఎమ్మెల్యే కాలనీకి తక్షణమే కొత్త బోర్‌వెల్ ను మంజూరు చేయించి, బోర్ వేయించి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు. సమస్య చిన్నదైనా, పెద్దదైనా ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, వెంట వెంటనే పరిష్కరిస్తూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న మన నాయకుడు ఎమ్మెల్యే జారే ఆదినారాయణకి మొద్దులగూడెం ఎస్సీ కాలనీ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రపతిని కలిసిన ఎంఆర్ఎస్ విద్యార్థులు



**దమ్మపేట రూరల్ ఆగస్టు 30 ప్రభాతవార్త :**

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎంఆర్ఎస్ విద్యార్థులు భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ను కలిసే అరుదైన అవకాశం దక్కించుకున్నారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు రాష్ట్ర ప్రతిని కలిసి రక్షాబంధన్ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి తో కలిసి ఫోటోలు దిగారు. తమ విద్యార్థులకు దేశ అత్యున్నత పదవిలో ఉన్న రాష్ట్రపతిని కలిసే అవకాశం లభించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఎంఆర్ఎస్ గండుగులపల్లికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని పి. లహరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రపతి భవన్ సందర్శించి రాష్ట్రపతిని కలుసుకోవడం విద్యార్థులకు ఎంతో గర్వకారణం. జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతిగా నిలిచిందని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. ఇది విద్యార్థులకే కాకుండా ఎంఆర్ ఎస్ గండుగులపల్లి పాఠశాలకు గర్వకారణం అని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ముత్యాలమ్మ తల్లికి మొక్కులు చెల్లింపు

**కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

కామేపల్లి లో ఆదివారం గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు.శ్రావణమాసం ను పురస్కరించుకొని ము త్యాలమ్మ తల్లిని పెట్టుకొని పూజలు నిర్వహించా రు.గ్రామం లోని ప్రధాన సెంటర్ లో ఉన్న బొడ్రా యికి పూజలు నిర్వహించిన అనంతరం ముత్యాలమ్మ తల్లిని పెట్టుకొని పూజించారు.అమ్మవారి కి మొక్కులు కూడా చెల్లించుకున్నారు. ఈ వేడుకలో మహిళలు,గ్రామం లోని పెద్దలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ వేడుకలలో గ్రామ పెద్దలు కన్నమాల చెన్నయ్య, కామ వెంకటేశ్వర్లు,కన్నమాల వెంకటేశ్వర్లు, కన్నమాల రాంబాబు,మంద మధు,కన్నమాల వెంకటి పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ఎకరాకు

# రూ 25 లక్షల పరిహారం అందించాలి

### కామేపల్లి లో భూ నిర్వాసితుల సదస్సు, భారీ ప్రదర్శన

కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త





: సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితులకు ఎకరాకు 25 లక్షల రూపాయల పరిహారం అందించాలని,భూమి కోల్పోయిన ప్రతి రైతుకు రికార్డులతో సంబంధం లేకుండా పరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,భూనిర్వాసితుల సంఘం నేత దుగ్గి కృష్ణ అన్నారు.ఆదివారం కామేపల్లి మండల కేంద్రంలో సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సదస్సు అనంతరం భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా బొంతు రాంబాబు,దుగ్గి కృష్ణ మాట్లాడుతూ 2017లో భూసేకరణ కోసం నోటిఫికేషన్ ఇచ్చి భూ సర్వే చేసి 2020లోనే అవార్డు ప్రకటించి డబ్బులు మాత్రం రైతుల బ్యాంక్ అకౌంట్లకు 2026లో జమ చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ఈ కాలంలో రెండు సార్లు భూమి ధరలు సవరించి పెంపుదల చేసిందని ప్రభుత్వం పెంచిన ధరలు బహిరంగ మార్కెట్ విలువ పరిగణలోకి తీసుకొని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని,ఎకరాకు 25 లక్షలు తక్కువ కాకుండా పరిహారం అందించడంతో పాటు సాగు భూములకు దారులు కల్పించడం, సాగునీటి వనరులను సమకూర్చటం చేయాలని డిమాండ్ చేశారు. 2020 అవార్డు ప్రకారం ఎకరాకు పది లక్షల 50 వేల రూపాయలు రైతుల బ్యాంక్ ఎకౌంట్ల కు ప్రభుత్వం పరిహారం సమస్య చేస్తుందని అవార్డు రద్దుచేసి ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం తిరిగి అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు.గత ఆరు సంవత్సరాల నుంచి సాగుభూములు రైతుల యాజమాన్యం హక్కులు కోల్పోవడంతో రైతుబంధు, రైతు భరోసా,పంట రుణమాఫీ లాంటి పథకాలు కూడా వర్తించక రైతులు ఆర్థికంగా నష్టపోయారని ఆరు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం విడుదల చేసిన రైతుబంధు,రైతు భరోసా, రుణమాఫీ డబ్బులు కూడా భూనిర్వాసితులకు అందించాలని డిమాండ్ చేశారు. పలువురు రైతులు మాట్లాడుతూ తమ సాగు భూముల్లో ఉన్న సర్వే సరిహద్దు రాళ్లకు ప్రస్తుతం కాలువ డిజైన్ తీసే దానికి వ్యత్యాసం ఉందని అవార్డు ప్రకటించిన భూమి కంటే ఎక్కువ భూమి కాలవల త్రవ్వకం కింద పోయే అవకాశం ఉందన్నారు. అనేక గ్రామాల్లో గిరిజన పేదలు సాగు చేసుకున్న పోడు భూములకు ఇంకా పరిహారం అందలేదని సదస్సులో మాట్లాడారు. సాగు భూముల్లో ఉన్న బావి, బోర్లు, మోటర్లు పైపులైన్లకు , తోటలకు సరైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టేకులతండ సర్పంచ్ రెడ్డి, షరీఫ్,సామ రాంరెడ్డి , బాదా వత్ శ్రీనివాస్, రమేష్, హరజ, సింగం వెంకన్న, కళావతి, జట్ల వీరయ్య తోపాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# ఒక్క మొక్క..వందేళ్ల భరోసా!

### . నేడు నాటిన మొక్కే రేపటి తరాలకు ప్రాణవాయువు.. పచ్చని ఏన్కూరురే లక్ష్యం కావాలి.. .మొక్క నాటడం ఒక వేడుక కాదు. .దాన్ని వృక్షంగా తీర్చిదిద్దడమే అసలైన బాధ్యత.

ఏన్కూరు,ఆగస్టు 30, ప్రభాతవార్త :

ఒకప్పుడు ఇంటి ముందు చెట్టు..వీధి చివర చెట్టు..చెరువు గట్టున చెట్టు..పొలాల గట్ల వెంట చెట్లు కనిపించేవి.ప చ్చని చెట్ల మధ్య పెరిగిన తరాలు స్వచ్ఛమైన గాలిని పీల్చాయి..చల్లని నీడలో సేదతీరాయి.కానీ నేడు అభివృద్ధి ప రుగులో పచ్చదనం క్రమంగా కనుమరుగవుతోంది.చెట్ల స్థానంలో కాంక్రీట్ కట్టడాలు పెరుగుతున్నాయి.ఫలితంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి..వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి.ఈ పరిస్థితుల్లో "పచ్చని చె ట్లు ప్రగతికి మెట్లు..మొక్కలను నాటుదాం..పర్యావరణాన్ని కాపాడుదాం"అనే సందేశం ప్రతి ఒక్కరి మనసులో నా టుకోవాల్సి న సమయం వచ్చింది.పచ్చని చెట్లు ప్రగతికి అందం మాత్రమే కాదు..మానవాళి మనుగడకు మూలాధా రం..చెట్లు ఉంటేనే స్వచ్ఛమైన గాలి.. ఆహ్లాదకరమైన వాతావరణము..సమతుల్యమైన పర్యావరణము సాధ్యమ వుతుంది. మొక్కలోనే మహావృక్షం దాగుంది!మన చేతిలో ఇమిడిపోయేంత చిన్న మొక్క..కొన్ని సంవత్సరాల్లోనే మనకు నీడనిచ్చే మహావృక్షంగా మారుతుంది. మనం నాటిన మొక్కకు మన పిల్లలు నీడలో కూర్చోవచ్చు.మన మనవళ్లు దాని చల్లని గాలిని ఆస్వాదించవచ్చు. అందుకే ఒక మొక్కను నాటడం అంటే..కేవలం మట్టిలో మొక్కను పాతడం కాదు..భవిష్యత్తుకు జీవాన్ని నాటడం. నాటడం సులభమే..కాపాడడమే కష్టం..ప్రతి సంవత్సరం వర్షాకాలంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటుతాం.ఫొటోలు దిగుతాం..కార్యక్రమాలు నిర్వహిస్తాం.కానీ కొన్ని రోజుల తర్వాత ఆ మొక్కల పరిస్థితి ఏమిటన్నది ఆలోచించాల్సి న అంశం..మొక్క నాటిన రోజుతో బాధ్యత పూర్తికాదు..దానికి నీరు పోయాలి.. పశువుల నుంచి రక్షించాలి..ఎండ కు ఎండిపో కుండా జాగ్రత్త తీసుకోవాలి..చిన్న మొక్కను కంటికి రెప్పలా కాపాడితేనే అది పెద్ద వృక్షంగా ఎదిగి సమా జానికి ఉపయోగపడుతుంది."ఒక మొక్క నాటాను"అని చెప్పడం కంటే."ఒక చెట్టును పెంచాను"అని చెప్పుకోవడ ములోనే అసలైన గర్వం ఉంది.పచ్చని ఏన్కూరు రే లక్ష్యం కావాలి.. ప్రతి ఇంటికో మొక్క..ప్రతి వీధికో పచ్చని తోరణం..ఏన్కూరు ప్రాంతాన్ని ఎ ొ చ ొ ౕ ద ొ న ొ వ ు త



నింపేందుకు..ప్రజలు..ప్రతినిధులు..అధికారులు. .యువత..స్వచ్ఛంద సంస్థ లు సమిష్టిగా కృషి చేయాలి.ఏన్కూరు ప్రాంతం పచ్చదనంతో కళకళలాడాలంటే ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ప్ర జల భాగస్వామ్యం కూడా అవసరం.ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానికి సంరక్షకుడిగా మారితే..ప్ర తి వీధి పచ్చబడు తుంది. ప్రతి గ్రామం ఆహ్లాదకరంగా మారుతుం ది. ఇంటి ఆవరణలో.. పాఠశాలల్లో.. కార్యాలయాల వద్ద..రహదారుల వెంట..ఖాళీ ప్రదేశాల్లో..చెరువుల పరిసరాల్లో విరివిగా మొక్కలు నాటాలి..ఒక కుటుంబం ఒక మొక్కను కాపాడితే..వంద కుటుంబాలు వంద మొక్కలను పెంచితే..కొన్నేళ్లలోనే మన చుట్టూ పచ్చని ప్రపంచం ఆవిష్క ృతమవుతుంది.పిల్లలకు చెట్ల విలువ నేర్పాలి..పర్యావరణ పరిరక్షణపై చిన్నతనం నుంచే పిల్లల్లో అవగాహన కల్పించాలి.పుట్టిన రోజులకు ఖరీదైన



బహుమతుల బదులు ఒక మొక్కను నాటే అలవాటు చేసుకోవాలి.పాఠశాలల్లో ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకుని దా న్ని సంరక్షించేలా ప్రోత్సహించాలి..అలా పెరిగిన చిన్నారి..రేపటి పర్యావరణ పరిరక్షకుడిగా మారుతాడు.పచ్చదన ము ఉంటేనే ఆహ్లాదం..చెట్లు ఉన్న ప్రాంతాల్లో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది..పచ్చనిచెట్ల మధ్య నడుస్తుం టే మనసుకు ప్రశాంతత కలుగుతుంది.పక్షుల కిలకిలరావాలు వినిపిస్తాయి.ప్రకృతితో మనిషికి అనుబంధం పెరుగు తుంది..అందుకే అభివృద్ధి అంటే కేవలం రోడ్లు..భవనాలు.. కాంక్రీట్ నిర్మాణాలు కాదు..అభివృద్ధితో పాటు పచ్చద నం ఉన్నప్పుడే అది సంపూర్ణ ప్రగతి.భావితరాలకు మనం ఇచ్చే గొప్ప కానుక..మన తర్వాతి తరాలకు ఆస్తులు ఇవ్వడం కంటే..ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం గొప్ప బాధ్యత.నేడు మనం నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించే జీవనాధారం..మనకు చెట్లను పూర్వీకులు అందించారు..ఇప్పుడు ఆ పచ్చని సంపదను మరింత పెంచి భావితరాలకు అందించాల్సి న బాధ్యత మనపై ఉంది. అభివృద్ధి పేరుతో చెట్లను..విచక్షణారహితంగా తొలగిస్తే..భవిష్యత్తులో పర్యావరణ సమస్యలు మరింత తీవ్రతరం అయ్యే ప్రమాదం ఉంది.అందుకే "ఒకరు..ఒక మొక్క" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలి. ఇక మాటలు కాదు..చేతల్లో చూపిద్దాం!ఒక్క మనిషి..ఒక్క మొక్క..ఒక్క కుటుంబం..ఒక పచ్చని భవిష్యత్తు..ఒక్క గ్రామం..ఒక హరిత సంకల్పం..మొక్క ను నాటుదాం..మొక్కను కాపాడుదాం..పచ్చదనాన్ని పెంచుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. భావితరాలకు స్వ చ్ఛమైన గాలిని..ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కానుకగా అందిద్దాం."నేడు మనం నాటే మొక్క..రేపు మనల్ని కా పాడే వృక్షం!"




## ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన వ్యక్తి శ్రీనివాస్ యాదవ్



కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:

30 సంవత్సరాల పాటు ఎంతో క్రమశిక్షణతో, ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవడమే కాకుండా సామాజిక కార్యక్రమాలలో కూడా పాలుపంచుకున్న వ్యక్తి దుబాకుల శ్రీనివాస్ యాదవ్ అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్,తోటకూరి శివయ్య పేర్కొన్నారు. ఆదివారం మహబూబాబా ద్ జిల్లా గార్లలో దుబాకుల శ్రీనివాస్ యాదవ్ పదవీ విరమణ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ వ్యక్తిగతంగా తనకు ఎంతో ముఖ్యులని, దుబాకుల టీచర్ గా రాకముందు అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి గ్రామం తిరిగి పాలేరు నుండి వాజేడు వెంకటాపురం వరకు తిరిగి గొర్రెల సంఘాలు ఏర్పాటు చేశామని, డిసిసిబి డైరెక్టర్ గా కూడా గతంలో పని చేశారని, ముఖ్యంగా ఆయనకు శత్రువులంటూ ఎవరు లేరని, ఉన్నతమైన వ్యక్తిత్వం కలవారని కొనియాడారు.ప్రస్తుతం వారు చేసిన పదవికి విరమణ గాని వారు చేయబోయే కార్యక్రమాలకు విశ్రాంతి లేదని. కాకపోతే ఇన్నాళ్లు గౌరవమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారని, రాబోయే రోజులలో పాత్ర మాత్రమే మారుతుందని మిగతాదంతా సేమ్ టు సేమ్ అని, వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో నిండి ఉండాలని మనసారా ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు అభినందించారు.ఈ సందర్భంగా దుబాకుల శ్రీనివాస్ సుభాషిణి దంపతులను పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిత్తారు సింహాద్రి యాదవ్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ దుబాకుల వెంకటేశ్వర్లు, లోడిగ వెంకన్న, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య,చంద్రకాని గట్టయ్య, డాక్టర్ చంద్రకాని గురు, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు, బంధువులు, మిత్రులు,శ్రేయోభిలాషులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## శివాలయ అభివృద్ధి పనులకు బెల్ డీజీఎం చేయూ త

కారేపల్లి,ఆగస్టు 30: ప్రభాతవార్త

ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మాణం పూర్తి చేసుకున్న శివాలయం ముందు భాగంలో కురుస్తుండడంతో పూజలు చేసుకునేందుకు భక్తులకు జ ొ ం గ ొ ు త ొ ు న ్న ఇ బ్బ ం ద ొ ు ల న ొ ు



గమనించిన సింగరేణి మండల వాసి బెల్ కంపెనీ డిప్యూటీ మేనేజర్ అభివృద్ధి పనులకు తన వంతు చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయిసింగరేణి మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల పురాతన శివాలయం అభివృద్ధికి ప్రముఖ బెల్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్(డీజీఎం)గుగులోత్ రవి శ్రీకారం చుట్టారు.గర్భగుడికి ఆనుకుని ఉన్న మండపం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఆలయ నిర్వహణ కమిటీ రవి దృష్టికి తీసుకెళ్లారు.దీంతో ఆదివారం ఆలయాన్ని సందర్శించిన రవి 12 పిల్లర్లను నిర్మించి త్వరలోనే మండప నిర్మాణాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు,ఆలయ చైర్మన్ ఎర్ర నరసింహారావు,కమిటీ సభ్యుడు సూర్యదేవర వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు,ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# పి.వి.ఎన్.ఆర్ కాలనీలో సిఇఆర్ క్లబ్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**సత్తుపల్లి ఆగస్టు 30 ప్రభాతవా ర**

సత్తుపల్లిసింగరేణిఏరియాలోని పి.వి.ఎన్.ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన సిఇఆర్ క్లబ్ కమ్యూనిటీ హాల్‌ను సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు ఆదివారం ప్రారంభించారు. కోటి 50 లక్షల రూపాయలు అంచనాతో నిర్మించిన కమ్యూనిటీ హాలు, ఇండోర్ క్లబ్బు లను కాలనీలోని సింగరేణి ఉద్యోగులు, కుటుంబీకులు ఉపయోగించు కోవటానికి సింగరేణి నిర్మించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎస్. వెంకట చారి సభాధ్యక్షత న జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల, ఉద్యోగుల వారి కుటుంబ సంక్షేమానికి యాజమాన్యం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కార్మికులు మానసిక ఉల్లాసానికి,వ్యాయామానికి సి ఈ ఆర్ క్లబ్ తోడ్పడుతుందని, కాలనీవాసులు తమ కుటుంబ, సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించుకోవడానికి



ఈ నూతన కమ్యూనిటీ హాల్ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఖర్చు పెట్టే 100 లో సత్తుపల్లి ఏరియాకు 30 ఖర్చు చేస్తున్నామనిఇక్కడున్నటువంటి ఉద్యోగులు, కార్మిక సంఘాలు నాయకులు అందరూ ఐకమత్యంతో ఉండి సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సకాలంలో సాధించే విధంగా కృషి చేయాలని డైరెక్టర్ వెంకటేశ్వర్లు కోరారు. సభాధ్యక్షులు, జి.ఎమ్. ఎస్. వెంకట చారి మాట్లాడుతూపి.వి.ఎన్.ఆర్ కాలనీవాసులకు అన్ని రకాల మోలిక వసతులు కల్పిస్తున్నామని, కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ సదుపాయాలను సద్వినియోగంచేసుకోవాలని



కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా జేవిఆర్, కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఎన్ వి ఆర్ ప్రహ్లాద్, సునీల్ వర్మ, ఏజీఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, ఎస్ ఈ సివిల్ రవికుమార్, ఎస్ ఓ ఎం లు రాజేశ్వరరావు, బుడగం రామకృష్ణ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, వెల్ఫేర్ అధికారులు శ్రీనివాసరావు, దారా కావ్య, కాంట్రాక్టర్ మలిరెడ్డి మురళి రెడ్డి, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# షార్ట్ ఫిల్మ్ దర్శకుడు, నటుడు శివరామకృష్ణకు సన్మానం



**సత్తుపల్లిఆగస్టు 30 ప్రభాతవా ర్త**

సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామానికి చెందిన శివరామకృష్ణ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో షార్ట్ ఫిల్మ్ విభాగంలో బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్ అవార్డులు అందుకున్న సందర్భంగా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ఆదివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, కో ఆప్షన్ నెంబర్ కందిమల్ల కృష్ణారావు, మండల కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమలపాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయం అయిపోయింది... ఇక అభివృద్ధే మా పదం .

## . బిఆర్ఎస్ కౌన్సిలర్లు రాజకీయం మాని అభివృద్ధికి సలహాలు ఇవ్వండి

## కల్లూరు పుర చైర్మన్ ధరవత్ మోహన్ నాయక్

**కల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవా ర్త**



కల్లూరు మున్సిపాలిటీ లో తరుచూ ప్రతిపక్ష పార్టీలు తమ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు సరిగా జరగడం లేదని, అభివృద్ధి పనులు చెప్పకుండా చేస్తున్నారని పదే పదే ఆరోపించడం అసత్యం, గెలిచిన ఆనాడే.. మున్సిపల్ చైర్మన్ బాధ్యత తీసుకోగానే .. ఎన్నికలు అయిపోయాయి , రాజకీయం అయిపోయింది ఇక అభివృద్ధి అని చెప్పాము, ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు గెలిచిన స్థానాలలో కూడా వారు ప్రజా ఆమోదంతో గెలిచారు, వారికి సంబంధిత వార్డుల్లో ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నాము. అలానే చేస్తున్నాము , ఎక్కడా ప్రతిపక్ష కౌన్సిలర్లకి సమాచారం అందించకుండా, ప్రోటోకాల్ పాటించకుండా ఏమి చేయలేదు , వార్డుల్లో అధిక ప్రజలకు మేలు చేసే పనులే చేస్తున్నాం, అది సమాచారం అందించి మాత్రమే అని కల్లూరు పుర చైర్మన్ ధరవత్ మోహన్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేను బాధ్యత కలిగిన సర్పంచి స్థానంలో పనిచేసి , చైర్మన్ పదవి స్వీకరించాను, అన్ని విషయాలు నాకు తెలుసు . పదేపదే రాజకీయం చేయడం, బురద చల్లడం మానుకోండి , కల్లూరు అభివృద్ధికి సహకరించండి, సలహాలు ఇవ్వండి , వీలైతే ఎమ్మెల్యే కల్లూరు బిడ్డ మంత్రి ఉన్నారు. వారికీ మీ వినతు లు అందించండి నిజంగా కల్లూరు అభివృద్ధి కోరుకునే వారైతే ఎన్నికలు జరిగే దాదాపు 5 నెలలు దాటిందని, కల్లూరు మున్సిపాలిటీలో ఇప్పట్లో ఎన్నికలు ఏమి లేవని, బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు గుర్తించాలని, ఇకనైనా రాజకీయం మానుకొని అభివృద్ధి సహకరించాలని కల్లూరు పుర చైర్మన్ ధరవత్ మోహన్ నాయక్ కోరారు.

# ఘనంగా ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 30:**

హాలియా మున్సిపాలిటీ నాలుగో వార్డు సాయిప్రతాప్ నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ ఈదమ్మతల్లి దేవాలయంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారి విగ్రహాల ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. అనంతరం ఇంటి ఆడపడుచులు, మహిళల చేత పవిత్ర జలాలతో జలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. రెండవ రోజు బ్రాహ్మణుల చేత వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక యాగం నిర్వహించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. మూడవ రోజు, చివరి రోజున అమ్మవారికి బోనాల ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వచ్చి శ్రీ ఈదమ్మ తల్లికి సమర్పించారు.

# నాయుడు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న కట్టా దంపతులు



**కల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవా ర్త**

మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ నాయుడు వెంకటకృష్ణ,వెంకట్రావమ్మ, ఏకైక పుత్రిక చిరంజీవి లక్ష్మీ ప్రసన్న వివాహ వేడుకల్లో కల్లూరు మాజీ జడ్ పీ టీ సీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, పోచవరం గ్రామ మహిళా సర్పంచ్ కట్టా దనమ్మ నాయుడు వెంకటకృష్ణ వెంకట్రావమ్మ, కుమార్తె లక్ష్మీ ప్రసన్న వివాహానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి వారిని దీవించారు. అందులో భాగంగా వెంకటాపురం గ్రామానికి చెందిన పోచవరం సొసైటీ అధ్యక్షులు నర్వనేని పెద్ద అంజయ్య సోదరుడు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నర్వనేని చిన్న అంజయ్య నివాస గృహం లో ఉప్పలమ్మ తల్లి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోచవరం సొసైటీ అధ్యక్షులు నర్వనేని పెద్ద అంజయ్య,నర్వనేని చిన్న అంజయ్య, యర్రబోయినపల్లి గ్రామ సర్పంచ్ కోటూరు పోట్రు శ్రీనివాసరావు, అదే విధంగావివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కట్టా అభిమానులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ లో ఘనంగా ముత్యాలమ్మ పండు గ



**కల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవా ర్త**

శ్రావణమాసంలో ఊరు, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు పడి పంటలు పండాలని కోరుతూ గోపాల దేవబోయినపల్లి లోని మహిళలంతా కలిసికట్టుగా అమ్మవారికి, బోనాలు, నైవేద్యాలు భక్తి శ్రద్ధలతో సమర్పించి తమ గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, గ్రామంలోని పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నలజాల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న మండల నాయకులు



**కల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవా ర్త**

కల్లూరు మండల పరిధిలో గల చెన్నూరు గ్రామ పంచాయతీ కి చెందిన యువ నాయకుడు నలజాల హరీష్ వివాహ వేడుకల్లో కొర్లగూడెం సొసైటీ అధ్యక్షులు కీసర వెంకటేశ్వర రెడ్డి , బి. ఆర్. యస్ పార్టీ నాయకులు కల్లూరు పురపాలక సంఘ 18 వార్డు కౌన్సిలర్ పెడకంటి. రామకృష్ణ, కళ్యాణ్ కిషోర్, సిహెచ్ కిరణ్ కుమార్, మోర్తాల పిచ్చిరెడ్డి, యువజన నాయకులు సాయి, బాలు తదితరులు పాల్గొని ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సండ్ర

**కల్లూరు, ఆగష్టు 30, ప్రభాతవా ర్త**



మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ నాయుడు వెంకటకృష్ణ వెంకట్రావమ్మ దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి లక్ష్మీ ప్రసన్న వివాహ వేడుకల్లో ముఖ్య అతిథిగా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు వెంకట వీరయ్య ఆదివారం ఉదయం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్, పోచవరం సొసైటీ అధ్యక్షులు నర్వనేని పెద్ద అంజయ్య, చింతలపూడి బారిస్టరు, సండ్ర అభిమానులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువులో చేపలు పైకి ఎక్కకుండా వెదజల్లుతున్న క్రిమిసంహారక రసాయనాలు

## పాలకవర్గం పై గ్రామస్తులు ఆగ్రహం నేడు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్న వైనం



**నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

చెరువులో చేపలు పైకి ఎక్కకుండా చెరువు అంచులకు రాకుండా మత్తుగా ఉండేందుకు క్రిమిసంహారక మందును కలిపి చెరువు నీటిని విషపూరితం చేస్తున్నారు. చేపల కాంట్రాక్టర్ కు లబ్ధి చూకూర్చేలా సహకరిస్తున్న పాలకవర్గం పై స్థానికులు మండిపడుతున్నారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అతి పెద్ద చెరువు చెరువుమాధారం చెరువు పరిస్థితి దారుణంగా మారింది. చేపలు అంచులకు వస్తే ఎవరైనా పట్టుకుంటారని అదే విధంగా చేపలు పైకి ఎక్కకుండా చెరువు లోనే కదలకుండా నీటిలోనే ఉండేలా మత్తు కోసం క్రిమిసంహారక రసాయనాలు చల్లుతున్నారు. ఇటీవల కాలంలో ప్రతీ రోజు ఇలా చెరువులో విషం కలిగిన రసాయనాల మందును చల్లుతున్నారు. దీని వలన చేపల సంగతి దేవుడెరుగు గాని నీటి కోసం పశువులు నిత్యం చెరువులో నీటిని తాగేందుకు వస్తున్నాయి. చెరువుమాధారం, భైరవునిపల్లి, మంగాపురంతండా, రాజారాంపేట, రాయగూడెం, చిన్నతండా గ్రామాలకు చెందిన రైతులు, పశువులు నిత్యం ఈ చెరువు పై ఆధారపడి ఉన్నాయి. అంతే కాకుండా పొలాలకు నీళ్ల పెట్టే సమయంలో రైతులు కూడ ఈ చెరువు నీళ్ల తాగుతుంటారు. క్రిమిసంహారక మందు వలన రైతులకు ఎలర్జీ కూడ వచ్చే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. పాలకవర్గం కు చెందిన వారే మందు చల్లటంతో స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చేపల కాంట్రాక్టర్ కు లబ్ధికోసం చెరువును విషపూరితంగా మారుస్తున్నారని వారు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇరిగేషన్, మత్స్య శాఖ అధికారులకు ఇక్కడ ఒక చెరువు ఉందన్న విషయంను కూడ మరిచిపోయారని ఆరోపణలు వినవస్తున్నాయి. చెరువు పై పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలు వెలువెత్తున్నాయి. చెరువులో క్రిమిసంహారక మందును కలుపుతున్న వీడియోను ఆయా గ్రామాలలో వాట్సాప్ గ్రూపులలో వైరల్ చేశారు. రసాయనాలు కలుపుతున్న పాలకవర్గం, కాపాలదారుల పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విధంగా వ్యవహరిస్తున్న చేపల చెరువు పాలకవర్గం తీరు పై సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ తో పాటు, మత్స్య, ఇరిగేషన్, పోలీస్ శాఖ అధికారులకు పిర్యాదు చేయనున్నట్లు చెరువుమాధారం సొసైటీ మాజీ చైర్మన్ ఈపూరి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చెరువు లో ఎలాంటి విషపూరితమైన రసాయనాలు కలపకుండా చెరువును కాపాడాల్సిన బాధ్యత వారి పై ఉందని పలువురు పేర్కొంటున్నారు.

# రాజకీయ దురుద్దేశంతోనే ఎమ్మెల్యే పై ఆరోపణలు

**దుమ్ముగూడెం:ప్రభాతవార్త (ఆగస్టు 30)**



భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు పై రాజకీయ దురుద్దేశంతోనే టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కుంజ శ్రీనివాస్ అన్నారు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సరైన ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని ఆయన అన్నారు మోసానికి గురైన బాధితులు కూడా ఎమ్మెల్యే పై ఎలాంటి ఆరోపణలు చేయడం లేదని తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేని బాధితులు కోరుతున్నారని ఆయన గుర్తు చేశారు ఈ విషయాన్ని రాజకీయంగా ఉపయోగించుకుని బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం తగదని అన్నారు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఎంతో కృషి చేస్తున్నారని నియోజకవర్గ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను ప్రజలు గుర్తిస్తున్నారని కుంజా శ్రీనివాస్ అన్నారు రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పోటీ చేస్తే 25 వేల మెజారిటీతో విజయం సాధిస్తారని ఇది రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోడి తిరుపతిరావు మడకం చంద సర్పంచులు పొడియం సుబ్బారావు కల్లూరి ఆదినారాయణ కంగల నాగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరం

## షుగర్, బీపీ బాధితులకు వైద్య పరీక్షలు..

**భద్రాచలం, ఆగస్టు 30( ప్రభాతవార్త):**



బండారు చందర్‌రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. భద్రాద్రి చాంబర్ ఆఫ్ కామర్స్, సీపీఎం కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో ముఖ్యంగా షుగర్, బీపీ సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు.వైద్య శిబిరాన్ని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్లు సుబ్బరాజు, పవన్ కుమార్, ఉదయ్, శ్రీనివాస్, నీరజ, అలేఖ్య తదితరులు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు బండారు రవికుమార్, యలమంచి రవికుమార్, శంకర్, కాంగ్రెస్ నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చాట్ల రవి, పిలక వెంకటరమణ రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

## శ్రీ ముత్యాలమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త (ఆగస్టు 30)**

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలిసియున్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు ఆదివారం దర్శించుకున్నారు అమ్మవారి దేవాలయానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు స్వాగతం పలికారు ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవాలయానికి వచ్చిన ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు శాలువాతో సన్మానించారు






## ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు



**నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం ముత్యాలమ్మ తల్లి పండుగ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలం లోని పైనంపల్లి, సింగారెడ్డిపాలెం, నేలకొండపల్లి, రాజేశ్వరపురం, బోదులబండ తదితర గ్రామాలలో ముత్యాలమ్మతల్లి పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. డీజే సౌండ్స్, డప్పు వాయిద్యాలు, ఆట, పాటలతో సందడి చేశారు. నేలకొండపల్లి గ్రామంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాను ఆదాం కుటుంబ కలిసి వెళ్లి ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో భక్తులు ముత్యాలమ్మతల్లికి బోనాలు సమర్పించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**నేలకొండపల్లి ఆగస్టు 30 ప్రభాతవార్త:**

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ వెల్లడించారు. ఆదివారం అనాసాగరం గ్రామం నందు విశ్వకర్మ పథకం క్రింద లబ్ధిదారులకు వాషింగ్ మెషీన్లు, కుమ్మరి మట్టి కలిపే యంత్రాలు తదితర పనిముట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నున్నా రవికుమార్ మాట్లాడుతూ చేతి వృత్తుదారులకు చేయూతను అందించే లక్ష్యంతో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంను అమలు చేస్తున్నారని చెప్పారు. అంతరించిపోతున్న చేతి వృత్తి పరిశ్రమలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

ఈ పథకం ద్వారా పాలేరు నియోజకవర్గం లో సుమారు 2వేల మంది లబ్ధిదారులకు యంత్రాలను అందించడం జరిగిందన్నారు. సదరు లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా కూడా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఈ పథకం వలన లబ్ధిదారుల కుటుంబాల్లో వెలుగులు వెదజల్లుతున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కోటి హనుమంతరావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మీగడ గోపి, లబ్ధిదారులు గూనగుంట్ల అనిల్, వల్లగుండ్ల రామారావు, రేగళ్ల రామకృష్ణ, గుణగుంట్ల రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో హీటెక్కిన రాజకీయం

**బీఆర్ఎస్ నేతల సంచలన ఆరోపణలు**

**ఎమ్మెల్యే పీఏ కల్యాణ్ వ్యవహారంపై తీవ్ర ప్రశ్నలు**

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందా?**

**డబుల్ బెడ్‌రూమ్.. కల్యాణలక్ష్మి.. ఇందిరమ్మ ఇళ్లపై ఆరోపణలు**

**ఉద్యోగాల పేరుతో రూ.15 కోట్ల మోసం జరిగిందంటూ వ్యాఖ్యలు**

**ఇసుక మాఫియా అంశాన్ని తెరపైకి తెచ్చిన నేతలు**

**'మాఫియా ఎవరితో తిరుగుతోంది?' అంటూ నిలదీత**

**నవాబు వ్యవహారంపైనా కాంగ్రెస్‌కు ప్రశ్నలు**

**సీసీ కల్యాణ్ నియామకంపై కొత్త వివాదం**

**తాతా మధు పాత్రపై బీఆర్ఎస్ నేతల ప్రశ్నలు**

**'రెండున్నరేళ్లు ఎందుకు కొనసాగించారు?**

**'కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ నేతల సూటి ప్రశ్న**

**'కండువా వేసుకుని మాట్లాడే ధైర్యం ఉందా?**

**"మా ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోనే ఉన్నారు'**

**ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్**

**విమర్శలపై కాంగ్రెస్ స్పందన ఏమిటి?**

**భద్రాచలంలో మళ్లీ రాజకీయ దుమారం**

**భద్రాచలం, ఆగస్టు 30 (ప్రభాతవార్త):**

భద్రాచలంలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేశారన్న వ్యవహారం రాజకీయ దుమారం రేపుతోంది. స్థానిక హరిత టూరిజం హోటల్‌లో ఆదివారం బీఆర్ ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ తదితరులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఆయన పీఏగా పనిచేసిన కల్యాణ్ వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు చేశారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా కలెక్షన్లు, పైరవీలకు అడ్డాగా మారిందని రావులపల్లి రాంప్రసాద్ ఆరోపించారు.



ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నిరుద్యోగుల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేశారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపా లని డిమాండ్ చేశారు.

ఈ వ్యవహారంలో రూ.10 కోట్ల నుంచి రూ.15 కోట్ల వరకు వసూ ళ్లు జరిగాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. అయితే వాస్తవంగా ఎంత మొత్తం వసూలైంది, ఎంతమంది బాధితులు ఉన్నారన్నది దర్యాప్తులో తేలాల్సి ఉందన్నారు. ఎమ్మెల్యే పేరు చెప్పి ఇంత భారీగా డబ్బులు వసూలు చేస్తే ఆయనకు తెలియకుండా సాధ్యమేనా? అంటూ బీఆర్ఎస్ నేత లు ప్రశ్నించారు. క్యాంపు కార్యాలయంలో కీలకంగా వ్యవహరించిన వ్యక్తి ఇంత పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడితే బాధ్యత ఎవరిదని నిలదీశారు. ఎమ్మెల్యేకు ఈ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదని భావిస్తే.. పీఏపై స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని డిమాండ్ చేశారు.

**నకిలీ నియామక పత్రాల ఆరోపణలు**

ఉద్యోగాల పేరుతో నకిలీ నియామక పత్రాలు ఇచ్చి మోసం చేశారన్న ఆరోపణలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఒక బాధితుడి ఫిర్యాదు మేరకు కల్యాణ్‌పై కేసు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. ఉద్యోగం ఇప్పిస్తానని రూ.9.95 లక్షలు తీసుకుని నకిలీ నియామక పత్రం ఇచ్చి నట్లు ఫిర్యాదు నమోదైంది. ఈ కేసుపై పోలీసులు విచారణ చేపట్టారు. ఈ వ్యవహారం భద్రాద్రి ప్రాంతానికే పరిమితం కాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు విస్తరించినట్లు బాధితుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని వార్తలు వెలువడ్డాయి. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది.

**సీసీని ఎందుకు కొనసాగించారు?**

సీసీ కల్యాణ్ నియామకం, కొనసాగింపుపైనా బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు సంధించారు. గతంలో ఆయనను నియమించిన విధానం ఏమిటో, ఎమ్మెల్యే పార్టీ మారిన తర్వాత కూడా అదే వ్యక్తి ఎందుకు కొనసాగారో కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తాతా మధు పాత్రపైనా వివరణ ఇవ్వాలని కోరారు.

**ఇసుక మాఫియాపైనా ప్రశ్నలు**

భద్రాచలం ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా, మాఫియా వ్యవహారాలను కూడా బీఆర్ఎస్ నేతలు ప్రస్తావించారు. వివిధ ఆరోప ణలు ఎదుర్కొం టున్న వ్యక్తులకు రాజకీయంగా ఎవరెవరి అండ ఉందో వెల్లడించాలని డిమాండ్ చేశారు. నవాబు వ్యవహారం ై పైనా కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, కల్యాణలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్ల వంటి ప్రభుత్వ పథకాల విషయంలోనూ అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ ఆరోపణ లపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేనా.. కాంగ్రెస్ ఎమ్మెల్యేనా?**

'ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రాజకీయ అనుబంధంపైనా బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు లేవనెత్తారు. ఆయన కాంగ్రెస్ ఎమ్మెల్యే అయితే కాంగ్రెస్ కండువాతో బహిరంగంగా ప్రకటించా లని సవాల్ విసిరారు. తాము బీఆర్ఎస్ తరఫున గెలిచిన తమ ఎమ్మెల్యేగా భావిస్తున్నందునే ప్రశ్నిస్తున్నా మని పేర్కొన్నారు.

**బాధితుల పక్షాన పోరాటం**

ఉద్యోగాల పేరుతో మోసపోయిన బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నేతలు ప్రకటించారు. వసూలైన నగదును తిరిగి ఇప్పించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో అసలు సూత్రధారులు ఎవరో దర్యాప్తు ద్వారా బయటకు తీయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పుతో సమా ధానం చెబుతారని, ఎమ్మెల్యేకు 25 వేల ఓట్ల తేడాతో ఓటమి తప్పదని బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానించారు. కాగా, బీఆర్ఎస్ నేతలు చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ నాయకుల స్పందన ఏమిటన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పీఏను సరెండర్ చేయాలని అధికారులను కోరినట్లు, బాధితులకు న్యాయం చేయాలని పోలీసులను కోరినట్లు ఇప్పటికే వార్తలు వెలువడ్డాయి.



# ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్

**భద్రాచలం, ఆగస్టు 30,(ప్రభాతవార్త):**

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఆదివారం స్థానిక హరిత టూరిజం లో పాత్రికేయుల సమావేశం పెట్టి బిఆర్ఎస్ నాయకుల చేసిన అనుచిత వ్యాఖ్యలపై స్థానిక సర్పంచ్ పూనం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడగం శ్రీనివాస్, చింతీరాల రవికుమార్ ఈ విధంగా హెచ్చరిక చేశారు. ఎమ్మెల్యేకు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని సూచించారు. 25 వేల ఓట్లతో ఎమ్మెల్యే ఓడిపోతారంటూ చేస్తున్న వ్యాఖ్యలను వారు కొట్టిపారేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కవని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని హెచ్చరించారు. భద్రాచలం నియోజకవర్గ ప్రజల సమస్యలపై మాట్లాడాలని సూచించారు. ఇతర నియోజకవర్గాల నుంచి వచ్చే రాజకీయ స్క్రిప్టులను చదివే పద్ధతికి స్వస్తి పలకాలని అన్నారు. ప్రజల శుభకార్యాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించడం భారతీయ సంస్కృతిలో భాగమన్నారు. దానిని కూడా రాజకీయ వివాదంగా మార్చడం సరికాదని తెలిపారు. వ్యక్తిగత విమర్శలకు బదులు అభివృద్ధిపై చర్చించాలని సూచించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ఆరోపణలు మానుకోవాలని కోరారు. కాంగ్రెస్ జోలికి వచ్చినా, ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసినా తగిన సమాధానం ఇస్తామని అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు విమర్శల తీరు మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, అరికెల్ల తిరుపతిరావు, భీమవరపు వెంకటరెడ్డి, పెద్దినేని శ్రీనివాస్, చింతాడి చిట్టి బాబు, తాళ్ళపల్లి రమేష్ గౌడ్, చాట్ల రవి కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు పిలక వెంకటరమణరెడ్డి, 12వ వార్డు సభ్యులు కారం దుర్గారావు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్‌కు యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలి

**ఐటీడీఏ పీఓ బి. రాహుల్**

**భద్రాచలం, ఆగస్టు 30(ప్రభాతవార్త)**

భద్రాచలం ఐటీడీఏ కార్యాల యంలో ఆగస్టు 31వ తేదీ సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. గిరిజనులు తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులను అందజేయాలని ఆయన కోరారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత శాఖల అధికారులు స్పందించి పరిష్కారం చూపేలా గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత అన్ని యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మంది రంలో తప్పనిసరిగా హాజరు కావా లని పీఓ పేర్కొన్నారు. గిరిజనుల నుంచి వచ్చే సమస్యలు, వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## సింగరేణిలో మంచిఉద్యోగిగా పేరు తెచ్చుకున్న "రామకృష్ణ"




**డైరెక్టర్ పిపి వెంకటేశ్వర్లు**

**సత్తుపల్లి ఆగస్టు 30 ప్రభాతవార్త**

సింగరేణి సంస్థలో సత్తుపల్లి, కొత్తగూడెం, ఏరియాల ఏజీఎం సివిల్‌గా కొనసాగుతూ సోమవారం పదవి విరమణ చేస్తున్న సిహెచ్ రామకృష్ణ సింగరేణి సంస్థలోనే మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకొని రిటైర్డ్ అవుతున్నందుకు అభినందిస్తున్నానని సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ కొప్పులు వెంకటేశ్వర్లు అన్నారు. సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని పివిఎన్ సెంటినరీ కాలనీ లో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన కమ్యూనిటీ భవనం, ఇండోర్ స్టేడియం ను ఆదివారం డైరెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం నూతన కమ్యూనిటీ హాల్ లో సింగరేణి జనరల్ మేనేజర్ ఎస్ వెంకటాచారి ఆధ్వర్యంలో రిటైర్డ్ అవుతున్న ఏజీఎం సిహెచ్ రామకృష్ణను డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు శాలువాలతో ఘనంగా సన్మానించి ఆయన సింగరేణి సంస్థల్లో విధి నిర్వహణలో కిందిస్థాయి నుంచి పై స్థాయి ఉద్యోగుల వరక్షు చక్కటిసంబంధాలతో కొనసాగుతూ అందరి మన్ననలు పొంది సింగరేణిలోని మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నారని ఈ సందర్భంగా ఏజీఎం రామకృష్ణ చేసిన సేవలను డైరెక్టర్ వెంకటేశ్వర్లు కొనియాడారు. సత్తుపల్లి కొత్తగూడెం ఏరియాలోని కోట్లాది రూపాయల విలువైన కార్యాలయాలు, ఉద్యోగుల క్వార్టర్స్, సిసిరోడ్లు, సైడ్ వాల్స్, తదితర ఎన్నో సివిల్ పనులు సకాలంలో పనులు పూర్తి చేసి అధికారులకు, సింగరేణి ఏరియా పరిధిలోని గ్రామాల ప్రజలకు అందించి సింగరేణి లో మంచి అధికారిగా ఏజీఎం రామకృష్ణ గుర్తింపు తెచ్చు కున్నారని ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ ఎస్ వెంకటాచారి, జే వి ఆర్, కిష్టారం ప్రాజెక్టు అధికా రులు ఎన్విఆర్ ప్రహ్లాద్, సునీల్ వర్మ, ఏరియా సేఫ్టీ అధికారి మొక్కపాటి వెంకటేశ్వరరావు, జేవిఆర్, కిష్టా రం, ఎస్ఓఎంలు రాజేశ్వరరావు, బుడగం రామకృష్ణ, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, సివిల్ ఎస్ ఈ రవికుమార్, వెల్ఫేర్ అధికారులు శ్రీనివాస రావు, దార కావ్య, ఇతర సింగరేణి ఉద్యోగులు హాజరైన వారిలో ఉన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, ఆగస్టు 30 ప్రభాతవార్త:**



సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో, కొత్తగూడెం ఆర్డీవోకార్యాల యంలో, జిల్లాలోని అన్నీ మండల పరిషత్ కార్యాలయాలలో ప్రజావాణి నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో ఆదివారం కోరారు.